తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




బుధవారం డిసెంబర్ 17 2025 | సంపుటి :03 | సంచిక :167 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానం

### ఎంజీ నరేగా రద్దుపై రాహుల్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. పేజి 2లో

## మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాది (2026) మే నెలలో ప్రారంభం కానుంది అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.
- వాస్తవానికి జూన్ నాటికి ప్రారంభించాలనుకున్నా, ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.
- విమానాశ్రయం కోసం అన్ని పనులు అందంగా సిద్ధం చేస్తున్నామని, వచ్చే నెల (జనవరి 2026) లో ట్రయల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు.

విశాఖపట్నం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందంగా సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్– మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించాలనుకున్నామని.. పేజి 2లో

## కోల్‌కతా మెస్సి ఈవెంట్ ఘటన..రాజీనామా చేసిన క్రీడాశాఖ మంత్రి



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర క్రీడల మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం విషయంలో ఆయనపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో.. ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పేజి 2లో

# ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన



- వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట
- ప్రజల జీవన ప్రమాణ్యాలు నెంచే యత్నం
- సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ నాన్సింగ్ రిఫార్మ్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పేజి 2లో

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా



తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. పేజి 2లో

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

### వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు



ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. పేజి 2లో

## జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ..

### మెడికల్ కాలేజీలపై లేదు: మంత్రి అనగాని



రేపల్లె: ఆర్థికంగా వెనకబడిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో 41 మందికి రూ.86 లక్షల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.10 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఏ పేదవాడికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందలేదన్నారు. పేజి 2లో

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

### ఆధునీకరణ దిశగా సాగాలి...ఎఐ వినియోగం చేపట్టండి
### ఎపి హైకోర్టు కీలక సూచనలు



టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. పేజి 2లో

## ఏపీ వక్ఫ్ బోర్డ్ పనితీరు దేశానికి ఆదర్శం: చైర్మన్ అబ్దుల్ అజీజ్



- 820 ఎకరాల వక్ఫ్ భూమి స్వాధీనం, 89 అక్రమ సేల్ డీడ్లు రద్దు
- 3.50 కోట్ల అదనపు ఆదాయం, 46 శాతం వృద్ధి నమోదు
- డిజిటలైజేషన్ ద్వారా 15,618 ఎకరాల అదనపు భూమి గుర్తింపు
- ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్ గౌరవ వేతనాలు చెల్లింపు
- సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్

**విజయవాడ, డిసెంబర్ 16 (సదా మీకోసం) :**
విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వక్ఫ్ పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొచ్చామని తెలిపారు. పేజి 2లో

# సంపాదకీయం

## మరో పదేళ్లకు నిశ్శబ్ద విప్లవానికి విజయమేనా

వాస్తవాలకూ భావాలకూ మధ్య సంబంధం ఎప్పుడూ సంక్లిష్టమైనదే. ఏదో కారణంతో ఎప్పుడో ఒకప్పుడు ఏర్పరచుకున్న భావాలను ఒకపట్టాన మార్చుకోలేం. వాస్తవాలు మారినప్పుడు వాటి ఆధారంగా ఏర్పడిన భావాలూ మారాలి. అదంత తేలికకాదనే సంగతి ఏ సమాజ చరిత్రను చూసినా అర్థమవుతుంది. భౌతిక, జీవ, రసాయన విజ్ఞానాల విషయంలో భావాలను మార్చుకోటానికి అందరమూ సంసిద్ధంగానే ఉంటాం. సామాజిక వాస్తవాల దగ్గరికి వచ్చేటప్పటికి అంతటి సంసిద్ధతను వ్యక్తంచేయలేం. అసలు కొన్ని సామాజిక వాస్తవాలను అంగీకరించటానికి కూడా మనం ఇష్టపడం. ప్రతిభ అనేది పూర్తిగా పుట్టుకతో రాదనీ దానికీ మనం అనుభవించే సామాజిక హోదాలకూ, లభ్యమయ్యే వెసులుబాట్లకూ సంబంధం ఉందంటే.. కాదని చెప్పేందుకు ఆధునిక, సనాతన సిద్ధాంతాలు చాలా ఉన్నాయి. సమాజ కట్టుబాట్ల కారణంగా కొన్ని సామాజిక వర్గాలు వివిధ రంగాల్లో వెనుకబడి ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించని పరిస్థితి నిన్నమొన్నటివరకూ ఉండేది. అట్లాగే కొన్ని సామాజిక వర్గాలు ఇటీవల గణనీయంగానే ముందంజ వేస్తున్నాయంటే కాదని వాదించే పరిస్థితీ ఉంది. మారుతున్న సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని భావాలను సరిచూసుకోవటమూ, సరిదిద్దుకోవటమూ ఎంతో సంఘర్షణతో కూడుకున్నది. కష్టమైనా, నష్టమైనా ఆ సంఘర్షణను ఎల్లకాలమూ వాయిదా వేయలేం. మారుతున్న సామాజిక వాస్తవాలు ఏదోరూపంలో బలంగా ముందుకు తోసుకువస్తూనే ఉంటాయి. అవి పెట్టే రాపిడితో పాతకాలం నాటి వాస్తవాల ఆధారంగా ఏర్పరచుకున్న భావాలను మార్చుకోక తప్పనిసరి పరిస్థితీ ఎదురవుతుంది.

ఉన్నత విద్యారంగంలో అగ్రకులాలు అగ్రభాగాన ఉన్నారంటే ఎవ్వరికీ సందేహం రాదు. మన సామాజిక వాస్తవం అలాంటిది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ 2011%-%12 సంవత్సరం వరకూ ఇదే పరిస్థితి ఉంది. జనాభాలో పావువంతుకు కాస్త అటుఇటుగా ఉండే అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో 57.1శాతం ఆనాటికి ఉన్నారు. ఆ తర్వాత పరిస్థితి మారింది. 2022%-%2023 సంవత్సరానికి వచ్చేటప్పటికీ మార్పు కొట్టొచ్చినట్లుగా కనపడింది. 2011%-%12 నాటికి ఉన్నత విద్యారంగంలో 42.9 శాతం మాత్రమే ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 2022%-%23కు వచ్చేసరికి 60.9 శాతానికి చేరింది. దీనికి భిన్నంగా మరో విచిత్రం కూడా జరుగుతోంది. ఉన్నత విద్యారంగంలో అగ్రకుల (ఓసీలు) విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఇదొక నమ్మలేని నిజం! 2011%-%12 పోల్చితే ఆ తర్వాత 13 ఏళ్లల్లో ఉన్నత విద్యారంగం బాగా విస్తరించింది. ఈ విస్తరణతో ఓసీ విద్యార్థుల సంఖ్య మొత్తంగా ఎంతోకొంత పెరగాలి. కానీ ఆ కాలంలో 11 లక్షల మంది ఓసీ విద్యార్థులు తగ్గారు. 2010%-%11లో 1.83 కోట్ల ఓసీ విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో ఉంటే 2022%-%23 నాటికి ఆ సంఖ్య 1.72 కోట్లకు పడిపోయింది. ఓసీలకు మాత్రమే లబ్ధి చేకూర్చటానికి తీసుకువచ్చిన 10శాతం ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు కూడా ఈ తరుగుదలను ఆపలేకపోయాయి.

ఉన్నత విద్యారంగంలో మార్పులు ఆషామాషీవి కావు. సమాజంలో మారుతున్న బలాబలాలకు ఉన్నత విద్యారంగం ఎప్పుడూ బలమైన సూచికగానే ఉంటుంది. విద్యారంగానికి తోడు ఉద్యోగ రంగంలో కూడా సామాజికవర్గాల వారీ ఖచ్చితమైన గణాంకాలు సేకరించినప్పుడు ఇప్పటికే వచ్చిన మార్పులూ సమీప భవిష్యత్తులో రానున్న మార్పులూ స్పష్టంగా తెలుస్తాయి. ఇప్పటికైతే ఉద్యోగాల గురించి దేశవ్యాప్త సమాచారం లేదు. ఉన్నత విద్యారంగం గురించి మాత్రం అటువంటి సమాచారమూ, దాని విశ్లేషణా అందుబాటులో ఉంది. ఉదయ్‌పూర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)కు సంబంధించిన 'సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్' విభాగం.. కేంద్ర విద్యాశాఖ ఏటా ప్రచురించే నివేదికలను విశ్లేషించి మారుతున్న సామాజిక చిత్రాన్ని మనకు అందించింది. కేంద్ర విద్యాశాఖ ప్రచురించే నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి కాబట్టి.. ఐఐఎంకు చెందిన ముగ్గురు అధ్యాపకులు వెంకటరామన్ కృష్ణమూర్తి, త్యాగరాజన్ జయరామన్, దీనా బెనర్జీలు అంకెల విషయంలో చాలా జాగ్రత్త వహించారు. పేజీపేజీకి అధికారిక అంకెలనూ వాటి మూలాలనూ స్పష్టంగా పేర్కొన్నారు.

పదమూడు ఏళ్లలో దేశంలో రిజర్వేషన్ల శాతాల్లో పెద్దగా మార్పులు రాలేదు. వాటిని పెంచటానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకువచ్చినా అవి కోర్టుల జోక్యంతో అమలుకాలేదు. ఈశాన్య ప్రాంతాలు, తమిళనాడు లాంటి ఒకటిరెండు పెద్ద రాష్ట్రాలు మినహా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50శాతం రిజర్వేషన్లే అమలవుతున్నాయి. అంటే ఉన్నత విద్యారంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదలకు ఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. 50శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలయ్యే ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థలకే ఈ ఎదుగుదల పరిమితం కాలేదు. ప్రభుత్వ సహాయం లభించని ప్రైవేటురంగంలోని విద్యాసంస్థల్లోనూ అది స్పష్టంగా కనపడుతోంది. ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 62.2 శాతం ఉంటే ప్రైవేటురంగంలో అది 60శాతంగా నమోదైంది. పోనీ ఈ వర్గాల విద్యార్థులు సంప్రదాయక కోర్సులైన బీఏ, ఎంఏ, బీకాం లాంటి వాటికే పరిమితమయితే దాన్ని ఒకరకంగా వెనుకబాటుగానే పరిగణించొచ్చు. కానీ పరిస్థితి అలా లేదు. బీటెక్ (48.2శాతం), బీఈ(60.5శాతం), ఎంటెక్ (63శాతం), ఎంబీఏ (51,2శాతం), ఎంబీబీఎస్ (44.7శాతం), ఎండీ (40శాతం) లాంటి కోర్సుల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదల స్పష్టంగా కనపడుతోంది.

సాంకేతిక, వైద్య, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరికల సగటు ప్రగతిరేటు ఇతర కోర్సులతో పోల్చితే ఎక్కువగా ఉంటుంది. ముమ్ముందు ఈ కోర్సుల్లో కూడా ఈ వర్గాల విద్యార్థులు ఓసీ విద్యార్థులతో సమానస్థాయిని సాధించటం కష్టం కాదు. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే దాన్ని సాధించారు.

ఇక ఓసీ కేటగిరీ విద్యార్థుల సంఖ్య ఉన్నత విద్యారంగంలో తగ్గిపోవటం చాలా రాష్ట్రాల్లో జరుగుతోంది. దేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 36 ఉంటే 23 చోట్ల ఈ తగ్గుదల కన్పిస్తోంది. రెండేళ్లకు (2020%-21, 2021-%22) సంబంధించిన గణాంకాలను విశ్లేషిస్తే కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి అనూహ్యంగా ఉంది. తమిళనాడులో ఇంకాస్త ముందుకు వెళితే తగ్గుదల తీవ్రత స్పష్టంగా కనపడుతుంది. 2010%-%11లో అక్కడ ఉన్నత విద్యలో ఓసీ విద్యార్థులు 8,51,839 మంది ఉంటే 2021%-%22 నాటికి ఆ సంఖ్య 5,61,978కి పడిపోయింది. తెలంగాణలో అదే కాలంలో ఆ విభాగాల విద్యార్థుల సంఖ్య 5,55,430 నుంచి 4,65,812కి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కూడా ఇంచుమించు అలానే ఉంది. అక్కడ విద్యార్థుల సంఖ్య 7,12,663 నుంచీ 6,20,159లకు పడిపోయింది. కర్ణాటకలో 1,06,739 మంది విద్యార్థులు తగ్గిపోయారు. కేరళలో ఈ తగ్గుదల 11శాతం ఉంది. బహుశా ఈ వర్గాల జనాభా రేటు గణనీయంగా తగ్గటం కూడా దీనికి ప్రధాన కారణం కావొచ్చురాష్ట్రాల మధ్య అసమానతలు మన దేశంలో కొత్తకాదు. ఇవి ఎంతోకొంత విద్యారంగ అభివృద్ధిలోనూ కనపడటం సహజం. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఎదుగుదలను ఉన్నత విద్యారంగంలో గణనీయంగా తగ్గించే పరిస్థితిని కలిగించని రీతిలోనే అవి ఉన్నట్లుగా గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. 17 రాష్ట్రాల్లో ఈ వర్గాల విద్యార్థులు మూడింట రెండు వంతులకు కాస్తపైగా ఉండటమే ఇందుకు నిదర్శనం. మరో ఎనిమిది రాష్ట్రాల్లోనైతే నాలుగింట మూడొంతులకు పైగా ఉన్నత విద్యారంగంలో నమోదయ్యారు. ఇక తమిళనాడులో 83శాతం, తెలంగాణలో 70.8, ఆంధ్రప్రదేశ్‌లో 67.9, కర్ణాటకలో 68.5శాతం చొప్పున విద్యార్థులు ఉన్నారు. కేరళలో మాత్రం ఈ వర్గం విద్యార్థుల సంఖ్య 48.5 శాతానికి మించలేదు.

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

## జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ..

మొదటి పేజీ తరువాయి

కోటి సంతకాలంటూ వైకాపా నేతలు నాటకాలు మొదలుపెట్టారని మంత్రి విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌కు అప్పట్లో రుషికొండపై ఉన్న శ్రద్ధ.. మెడికల్ కాలేజీలపై లేదని విమర్శించారు. 2019-24లో రాష్ట్రాన్ని అంధకారంలోకి తీసుకెళ్లారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో విశాఖ ఐటీ హబ్‌గా మారుతుందన్నారు.

## పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్దతేనా?

మొదటి పేజీ తరువాయి

కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

## ఏపీ వక్ఫ్ బోర్డ్ పనితీరు దేశానికి ఆదర్శం: చైర్మన్ అబ్దుల్ అజీజ్

మొదటి పేజీ తరువాయి

**ఆస్తుల రక్షణ, ఆదాయ వృద్ధి**

వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్లను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈ-టెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని, గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు.

**డిజిటలైజేషన్, సంక్షేమం**

ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని స్పష్టం చేశారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్-ఎ-హునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు.

**నిర్వహణ, పారదర్శకత**

వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో వక్ఫ్ బోర్డును మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సరైన లీజులు, రీ-అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాకాంతం కావడానికి ప్రధాన కారణమని, అందుకే వ్యవసాయ భూములు, కమర్షియల్ షాపులు అన్నింటికీ సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని వివరించారు. ఐదు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఉన్న వక్ఫ్ సంస్థలకు తప్పనిసరిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానం

మొదటి పేజీ తరువాయి

"మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీ ని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళు ్లగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు" అని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

## మేలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

కానీ ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందని చెప్పారు.

అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుచేయనుంది. గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు ఈ ప్రాజెక్టులో కీలకం కానున్నారు. దీనికి జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేశారు.

## కోల్‌కతా మెస్సి ఈవెంట్ ఘటన.. రాజీనామా చేసిన క్రీడాశాఖ మంత్రి

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తన రాజీనామా లేఖను పంపినట్లు వెల్లడించారు.

ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న విచారణ కమిటీ సూచనల మేరకు బెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఘటనలో లోపాలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిధాన్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనీష్ సర్కార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

భారత పర్యటనలో భాగంగా శనివారం కోల్‌కతా స్టేడియానికి వచ్చిన మెస్సి కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ప్రేక్షకులు ఆగ్రహానికి గురయ్యారు. సీసాలు, ప్లాస్టిక్ కుర్చీలను మైదానంలోకి విసిరారు. స్పాన్సర్ బ్యానర్లు, హోర్డింగ్‌లను చించివేశారు. కొంత మంది ప్రేక్షకులు బారికేడ్లను దాటి మైదానంలోకి దూసుకెళ్లారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి అరూప్ బిశ్వాస్, ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను అరెస్ట్ చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఈ ఘటనపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

మొదటి పేజీ తరువాయి

వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్ధ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్ధ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఏఐజీ చైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కొయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్
తదితరులు పాల్గొన్నారు.

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు.

తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## బీబీసీపై డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు..

# దావా వేస్తానంటూ హెచ్చరిక!

- బీబీసీపై దావా వేయనున్నట్లు ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
- ఏఐ వాడి తన వ్యాఖ్యలను తప్పుగా ప్రసారం చేశారని తీవ్ర ఆరోపణ
- జనవరి 6 దాడిపై తాను మాట్లాడని మాటలను చెప్పినట్లు చూపారని ఆగ్రహం



ప్రఖ్యాత బ్రిటిష్ బ్రాడ్‌కాస్టర్ బీబీసీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి, తాను చెప్పని మాటలను తనకు ఆపాదిస్తూ బీబీసీ తప్పుడు కథనాన్ని ప్రసారం చేసిందని, దీనిపై దావా వేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో, హాంకాంగ్‌లో జైలు పాలైన మీడియా వ్యాపారి జిమ్మీ లైను విడుదల చేయాలని తాను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను వ్యక్తిగతంగా కోరినట్లు వెల్లడించారు.

వైట్‌హౌస్‌లో జరిగిన ఓ కార్యక్రమం అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. బీబీసీ తన వ్యాఖ్యలను వక్రీకరించిందని, ఇది జర్నలిజం విలువలకు తీవ్ర విఘాతమని అన్నారు. "నేను ఎప్పుడూ అనని భయంకరమైన మాటలను నా నోట పలికినట్లు చూపించారు. బహుశా వారు ఏఐ లేదా అలాంటి టెక్నాలజీ వాడి ఉంటారు" అని ట్రంప్ ఆరోపించారు. జనవరి 6, 2021 నాటి క్యాపిటల్ భవనంపై దాడి ఘటనకు సంబంధించి దేశభక్తి గురించి తాను మాట్లాడిన మంచి మాటలను వదిలేసి, తాను అనని వ్యాఖ్యలను ప్రసారం చేశారని మండిపడ్డారు.

ఈ వ్యవహారంపై మంగళవారం మధ్యాహ్నం లేదా బుధవారం ఉదయమే దావా వేయనున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. దీన్ని 'ఫేక్ న్యూస్'గా అభివర్ణించారు. వార్తల తయారీలో ఏఐ వినియోగంపై అమెరికా, ఐరోపా దేశాల్లో ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఇదే సమయంలో చైనా, మానవ హక్కుల అంశంపై స్పందిస్తూ హాంకాంగ్ మీడియా వ్యాపారి జిమ్మీ లై కేసును తాను నేరుగా అధ్యక్షుడు జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించినట్లు తెలిపారు. "జిమ్మీ లైని విడుదల చేయాలని నేను జిన్‌పింగ్‌ను కోరాను. ఆయన వయసులో పెద్దవారు, అనారోగ్యంతో ఉన్నారు" అని మానవతా దృక్పథంతో ఈ విజ్ఞప్తి చేసినట్లు ట్రంప్ వివరించారు. బీజింగ్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందని ప్రశ్నించగా "ఏం జరుగుతుందో చూద్దాం" అని బదులిచ్చారు.

# ఖర్చుపెట్టిన డబ్బు ఎలా సంపాదిస్తారు...?







- ఎమ్మెల్యే , మంత్రి భర్త 70 కోట్లు ఖర్చుపెట్టి గెలిచామని వాళ్లే చెప్పుకున్నారు, ఆ డబ్బు తిరిగి సంపాదించుకోవడానికి అక్రమ కబ్జాలను అంగీకరించాధనిక -ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**
కార్మికుల భవనం కోసం పాటుపడుతున్నావా, కాసం భవనం కోసం పాటుపడుతున్నారా. నీ వైఖరి వెల్లడించు లేదంటే నిన్ను వరంగల్ తూర్పులో కాదు రాష్ట్రంలో కూడా ఎక్కడ తిరగనివ్వరు కార్మిక కుటుంబాలు.నువ్వు హామీ ఇచ్చి మాట తప్పినవ్, నిన్ను ఇదే కార్మికుల కుటుంబాలు బయట తిరగనియ్యకుండా చేస్తారు, నీకు చాతన కాకుంటే తక్షణమే రాజీనామా చెయ్యి.అఖిలపక్ష నేతలతో కలిసి ఈ సమస్యను పరిష్కరించే వరకు నీ ఇల్లును ముట్టడిస్తాం.గత పాలకులే నిదర్శనం కార్మికుల జోలికి వస్తే వారికి ఏ గతి పట్టిందో అదే పరిస్థితి ఈ యొక్క ప్రభుత్వానికి పట్టడం ఖాయం.

అజం జాగి కార్మికుల హక్కుల కోసం నిర్మితమైన కార్మిక భవనాన్ని గత సంవత్సరం కబ్జాకు గురై, స్థానిక ఎమ్మెల్యే మంత్రి భర్త ప్రారంభోత్సవానికి రావడం, దానిని అఖిలపక్ష నేతలతో కలిసి మేము అందరం నిలదీసి, నిరసన చేసి పేద కార్మికుల కుటుంబాలకు అందజేయాలని తెలిపాము. మా నిరసనకు, ఆగ్రానికి కళ్ళు తెరుచుకున్నట్టు చేసి నేను చేసిన పని తప్పు అని చెప్పి కార్మిక లకు నేనే స్వయంగా కబ్జాకు గురైన భూమిని కొనుగోలు చేసి ఆట్టి స్థలంలో భవనాన్ని ఏర్పాటు చేస్తానన్న మాటలు ఏమైపాయే.

నువ్వు కార్మికుల పక్షమా కబ్జా కోరల మధ్య తక్షణమే తెలుపాలి.

మీ హామీ ఇచ్చి కూడా సంవత్సరం పూర్తయిన, ఎటువంటి స్పందన లేదు, కబ్జా చేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు లేదు, ఎటువంటి శిక్షలు లేవు, ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం లేదు దానిని పరిగణలోకి తీసుకొని నేడు ఈ యొక్క నిరసనను పునః ప్రారంభం చేయడం జరిగింది.

**ఇది కేవలం భవన కబ్జా కాదు...**
**ఇది కార్మికుల హక్కులపై దాడి..**
**ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వంచన పాలనకు నిదర్శనం.**
**నిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేల్కొల్పే వరకు ఈ పోరాటం ఆగదు.**

## విద్యుత్ ఘాతంతో బిజెపి నాయకురాలు ఇల్లు దగ్ధం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
షార్ట్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో కెపిహెచ్బి డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు రేవతి నివాసం సోమవారం సాయంత్రం తీవ్రంగా అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాగ్రి, తినుబండారాలు పూర్తిగా కాలిపోయి ఆమె కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురైంది.

ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కెపిహెచ్బి డివిజన్ నాయకులతో కలిసి మంగళవారం రేవతి నివాసానికి వెళ్లి సంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని ఈ కష్ట సమయంలో పార్టీ తరపున వ్యక్తిగతంగా తామందరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అవసరమైన సహాయాన్ని అందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు దేశబత్తుల సుధ, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు తూము శైలేష్, సూరిబాబు, మహేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్మయ్ 48వ స్టోర్ ప్రారంభం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




ప్రముఖ వస్త్ర బ్రాండ్ విస్మయ్ తన 48వ స్టోర్ ను ప్రారంభించింది. ఇటీవల కూకట్ పల్లిలోని లేక్ షోర్ మాల్ లో నూతన స్టోర్ ఓపెన్ చేసింది. మొత్తంగా ఇది ఆ సంస్థకు 48వ స్టోర్ కాగా హైదరాబాద్ నగరంలో ఇది నాలుగోద నీ నిర్వాహకులు తెలియజేశారు. లులు మాల్, శరత్ సిటీ మాల్, గలెరియా మాల్ లో మిగిలిన స్టోర్ లు ఉన్నాయనీ లేడీస్ ఎథ్నిక్ వేర్ (సంప్రదాయ దుస్తులు) కలెక్షన్ ఈ స్టోర్ ప్రత్యేకత అని ఎవరు తెలియజేశారు. ప్రతి వారం కొత్త కొత్త డిజైన్లు కస్టమర్లకు అందుబాటులో ఉంచుతారనీ దీని ద్వారా వినియోగదారులు ఎప్పటికప్పుడు కొత్త కలెక్షన్ ఎంచుకోవచ్చు అన్నారు. ప్రారంభ ఆఫర్ల కింద రూ.4500 లేదా అంతకంటే ఎక్కువ విలువైన వస్త్రాలు కొనుగోలు చేస్తే భారీగా డిస్కౌంట్ ఇస్తున్నారనీ ఎక్కువగా సంప్రదాయ దుస్తులు ఇష్టపడే వాళ్లు స్టోర్ ను సందర్శించి తమకు ఇష్టమైన వస్త్రాలు కొనుగోలు చేయాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వహకులు తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం...

### గుర్తిస్తే వికారాబాద్ పోలీస్ లకు తెలపండి



**తెలుగు వెలుగు: (వికారాబాద్, డిసెంబర్-16)**
ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన వికారాబాద్ పట్టణ శివారెడ్డి పెట్ లో చోటు చేసుకుందని వికారాబాద్ పోలీసులు తెలిపారు. సిఐ భీమ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాలె రమేష్ అలియాస్ బ్రిడ్జి కింది రమేష్ తండ్రి పెంటయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, సొంత గ్రామం: ఆలూరు, చేవెళ్ల మండలంకు చెందిన, ఇతను కూలి పని చేసుకుంటూ వికారాబాద్ మండలంలోని శివరెడ్డి పేట గ్రామంలో నివాసం ఉంటున్నాడు, ఇట్టి వ్యక్తి తన పనిమీద తేదీ: 03/12/2025 నాడు ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు, అట్టి విషయమై అతని భార్య బ్రిడ్జి కింది లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని. ఇట్టి వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం తెలిసిన వికారాబాద్ పోలీస్ లకు సమాచారం ఇవ్వగలరని ఎస్ హెచ్ ఓ ఒక ప్రకటనలో కోరారు.

## శిక్షణ పొందుతున్న కలెక్టర్ కు ఆర్య వైశ్య సంఘము సభ్యుల ఘణ సన్మానం



**తెలుగు వెలుగు: (వికారాబాద్, డిసెంబర్ -16)**
వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో శిక్షణ పొందు తున్న హైదరాబాద్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ చంద్ర కిరణ్ భీష్మ ను వికారాబాద్ ఆర్య వైశ్య సంఘము ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ పట్టణంలోని గాంధీ కాలనీ నందు వినాయక మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో 28, వ వార్డు మాజీ కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ కాలనీ వాసులు, ఘనంగా సన్మాన నిర్వహించడం జరిగిందని ఆర్య వైశ్య యువజన వింగ్ కార్యనిర్వాహన సమన్వయ కర్త ఎం. భరత్ గుప్తా, శివశంకర్, శ్రీనివాస్ లు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కు విభూతి బ్రదర్స్ తో నాటిక



**తెలుగు-వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు అనపర్తి జిబిఆర్ కళాశాల ఆవరణలో విభూతి బ్రదర్స్ తో నాటిక ఏర్పాటు చేశారు.మంగళవారం అనపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రైల్వేస్టేషన్ రోడ్) బ్రాంచ్ మేనేజర్ అనపర్తి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ఎస్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు సదస్సు వివరించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పిఆర్ఎల్ స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్, అధ్యాపకులు,హరి నారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో పోలీసు రక్షణ కీలకం:ఎస్పీ,స్నేహ మెహ్రా

**తెలుగు వెలుగు: (వికారాబాద్, డిసెంబర్-16)**



ఎన్నికల విధుల నిర్వహణలో పోలీసు విధులు భాధ్యతలు అతి కీలకమైన వని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. మంగళవారం పేస్-3 ఎన్నికలలో భాగంగా డీఆర్సీ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించడం మిగతా ఎన్నికల సిబ్బంది, కంటే పోలీసులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్సీ కేంద్రాలలో పర్యటించి ఎన్నికల నిర్వహణ అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు.

## నేడు మూడో విడత పంచాయితీ సమరం

**పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**
**ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**
**మధ్యాహ్నం కౌటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన**
**నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం**

తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోండి...

# బిజెపి నేత బాలు యాదవ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి మున్సిపల్ కమిషనర్ కి కూకట్పల్లి డివిజన్‌లో నెలకొన్న తీవ్రమైన దోమల సమస్యపై ప్రజల తరఫున బిజెపి నాయకులు బాలు యాదవ్ వినతి అందజేశారు. డివిజన్ పరిధిలోని ప్రతి బస్తీలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు జ్వరాలు ఇతర అంటువ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని డివిజన్ బిజెపి అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు సమస్యను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, సీనియర్ మోస్ట్ రాజిరెడ్డి, ప్రశాంత్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.దోమల నివారణకు సంబంధించి ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు, డ్రైనేజీ శుభ్రత వంటి తక్షణ చర్యలు చేపట్టాలని కమిషనర్ ని కోరడం జరిగింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు వెంటనే స్పందించాలని కోరారు.

# మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం




**తెలుగు వెలుగు ప్రతినిధి**
మూడో విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధంతెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. బుధవారం (డిసెంబర్ 17న) మూడో దశ పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. మూడో దశలో 4,157 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ రిలీజ్ కాగా.. 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మరో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు రాలేదు. ఇక మిగిలిన 3,752 సర్పంచి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 28,406 వార్డులకు పోలింగ్ జరగనుంది.

# గ్రామ పంచాయతీలలో ఎన్నికల నియమావళి

## » పకడ్బందీ గా అమలు: కలెక్టర్

**పతి, తెలుగు వెలుగు**



హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు, గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో 163 (%దీచీూ%) చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికలు జరిగే మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని, పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. ఈ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# నీకు దమ్ముంటే రాజీనామా చేయి

» నీమీద నేను పోటీ చేస్తా
» జగిత్యాల ఎమ్మెల్యేకు,కోరుట్ల ఎమ్మెల్యే సవాల్

**గాజెంగి మహేశ్వర్, తెలుగు వెలుగు,**



కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్‌కు సవాల్ విసిరారు. 'నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పడం లేదు కదా, దమ్ముంటే రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయి.కోరుట్ల ఎమ్మెల్యేగా నేను రాజీనామా చేసి నీ మీద పోటీ చేస్తాను' అని సవాల్ విసిరారు. రెండేళ్లలో జగిత్యాల సమస్యల గురించి ఒక్కరోజైనా అసెంబ్లీలో ప్రస్తావించావా జగిత్యాల గురించి మాట్లాడే హక్కు మీకెక్కడిది అని ప్రశ్నించారు.

# బీజాపూర్‌లో 34 మంది మావోయిస్టుల లొంగుబాటు

**పతి, తెలుగు వెలుగు,**




బీజాపూర్‌లో 34 మంది మావోయిస్టుల లొంగుబాటు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం 34 మంది మావోయిస్టులు స్థానిక ఎస్పీ డా.జితేంద్రకుమార్ యాదవ్, సీఆర్‌పీఎఫ్ డీఐజీ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులపై ప్రభుత్వం రూ. 84 లక్షల రివార్డు ప్రకటించినట్లు ఎస్పీ తెలిపారు. మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు.

# ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం గాంధీ పేరును తొలగించాలన్న కుట్ర

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ - జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ - బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర - రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100శాతం నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

» పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది
» హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్
» ఆత్మకూరు లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారా అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను



కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించ బడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు: 04. ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా, ఇందులో గ్రామ పంచాయతీలు - 67 (మొత్తం 68, ఏకగ్రీవం - 1 పూర్తీ గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు - 563 (మొత్తం - 634, ఏకగ్రీవం -71) ఓటర్లు : 111822 (పు : 54293 స్త్రీ : 57528, ఇతర : 1) ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ - 626, ఓ. పి. ఓలు - 897 ఉన్నారు. మొత్తం సిబ్బంది - 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి, రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలి రండి

## » హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం హనుమకొండ జిల్లా న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం శోచనీయమని, 80 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని ఆయన అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. పూలే, అంబేద్కర్ సిద్ధాంత



పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హాజరవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్, మల్లెల భాస్కర్, హనుమకొండ జిల్లా కన్వీనర్ ముచ్చు రాజేందర్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపెల్లి శ్రీనివాస్, న్యాయవాదులు సిరబోయిన శ్రీనివాస్, చింత సాంబశివరావు, సూరం నరసింహ, అంబేద్కర్, కవిత, చింత నిఖిల్, శివకుమార్ యాదవ్, ఎగ్గడి సుందర్ రామ్, రమేష్, పూస రవీందర్, రామకృష్ణ, గంధం శివ, అనిల్, రాచకొండ ప్రవీణ్ కుమార్, అక్రమ్, కొంగర సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్



జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్



కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు

– స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

**హైదరాబాద్,డిసెంబర్ 16**
ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు.దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్-సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.

# పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా సాధికారత పై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

» గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలి
» వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు, మహిళా ప్రజా ప్రతినిధుల శిక్షణ, డిజిటల్ పాలన, గ్రామీణ మౌలిక సదుపాయాల పురోగతిపై లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం కింద వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఇప్పటి వరకు ఎంత మేరకు నిధులు కేటాయించారో, వాటి వినియోగ ధృవీకరణ పత్రాలు సమర్పణ స్థితిగతులపై వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్ జి ఎస్ ఏ) పథకం కింద మహిళా సర్పంచులు, మహిళా ప్రజా ప్రతినిధులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ పొందిన మహిళల సంఖ్యను వెల్లడించాలని అడిగారు. అలాగే గ్రామ పంచాయతీల్లో పారదర్శక పాలన కోసం %వ%-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ వంటి డిజిటల్ పాలనా సాధనాల అమలు స్థితి ఏమిటి, వరంగల్ జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఈ పోర్టల్‌ను వినియోగిస్తున్నాయో స్పష్టత ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి వరంగల్ జిల్లాలో పూర్తయిన ప్రాజెక్టులు, ప్రగతిలో ఉన్న పనుల వివరాలు తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డా. కడియం కావ్య డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు, అధికారాలు అందితేనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, నిధుల వినియోగంలో పారదర్శకత, మహిళా నాయకత్వానికి బలమిచ్చే శిక్షణ అత్యంత కీలకమని ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. గ్రామీణ అభివృద్ధికి కేటాయించే ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చుకావాలని ఎంపీ స్పష్టం చేశారు.దీనికి స్పందించిన కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), 2020-21 నుంచి 2023-24 వరకు తెలంగాణ రాష్ట్రానికి రూ. 6,021.18 కోట్లు అన్‌టైడ్, టైడ్ నిధులుగా విడుదల చేసినట్లు తెలిపారు. 2020-21లో రూ. 1,847 కోట్లు, 2021-22లో రూ. 1,365 కోట్లు, 2022-23లో రూ. 1,415 కోట్లు, 2023-24లో రూ. 1,424.18 కోట్లు విడుదలైనట్లు మంత్రి వివరించారు.అయితే 2024-25కు సంబంధించి రూ. 1,514 కోట్లు, 2025-26కు రూ. 1,477 కోట్లు నిధులు ఇంకా విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికైన గ్రామీణ స్థానిక సంస్థలు లేకపోవడం, రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫారసుల అమలులో లోపాలు ఉండటమే ఇందుకు కారణమని చెప్పారు. పంచాయతీల స్థాయిల వారీగా నిధుల పంపిణీ రాష్ట్రాల బాధ్యతేనని, కేంద్ర ప్రభుత్వం వద్ద అలాంటి డేటా లేదని మంత్రి స్పష్టం చేశారు. మహిళా ప్రజాప్రతినిధుల శిక్షణ అంశంపై స్పందిస్తూ, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్ జి ఎస్ ఏ) పునరుద్ధరణ తర్వాత 2022-23 నుంచి దేశవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళలకు శిక్షణ అందించినట్లు తెలిపారు. ఇందులో 27.3 లక్షల మంది ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధులు ఉన్నారని చెప్పారు. అలాగే పంచాయత్ నేత్రి అభియాన్ కింద 2025 నవంబర్ 25 నాటికి 44,143 మంది మహిళా నాయకులను నాయకత్వం, పాలన, కమ్యూనికేషన్, నిర్ణయాత్మక నైపుణ్యాల్లో శక్తివంతం చేసినట్లు వివరించారు. డిజిటల్ పాలనపై సమాధానంగా, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ ద్వారా 2024-25లో 2.55 లక్షల గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలు అప్లోడ్ చేశాయని, పీఎఫ్ఎంఎస్ అనుసంధానంతో రూ. 61 వేల కోట్లకు పైగా నిధులు నేరుగా బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకత కోసం మెరి పంచాయత్, గ్రామసభల నిర్వహణకు పంచాయత్ నిర్ణయ్, ఆడిట్లకు ఆడిట్ ఆన్‌లైన్ వంటి యాప్‌లు ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. గ్రామీణ రహదారులు, తాగునీటి పనులపై అడిగిన ప్రశ్నకు పంచాయతీలు రాష్ట్ర పరిధిలోకి వస్తాయని, పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద లేవని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే నిధుల సకాలంలో విడుదల, సమర్థ వినియోగం, మహిళల నాయకత్వానికి మద్దతు, డిజిటల్ పాలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వరంగల్ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు.

## ఘనంగా ఎస్ ఎస్ సి-1995 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

» 30 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక
» ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న స్నేహితులు
» ఒకరినొకరి ఆప్యాయంగా పలకరింపు
» యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైనం





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
సరస్వతీ శిశు మందిర్ పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల అనంతరం అందరూ ఒకే చోట కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో చిన్నప్పుడు చేసిన చిలిపి పనులు, మధుర జ్ఞాపకాలు, ఈలలు, కేకలతో, పాఠశాలలో ఒకరినొకరు, 30 ఏళ్ల తర్వాత, ఒక్కసారిగా, చూడగానే, ఎంతో ఆత్మీయంగా, పలకరించుకుంటూ, నన్ను గుర్తుపట్టావా? నా పేరేంటి?, మా ఇంటి పేరేంటి,? ఆ రోజుల్లో నువ్వు నన్ను ఏ విధంగా పిలిచే వాడివి,? అంటూ నవ్వుతూ, పలకరించుకుంటూ, తరగతి గదులను, గుర్తు చేసుకుంటూ, ఆప్యాయంగా, సెల్ఫీ ఫోటోలు, గ్రూప్ ఫోటోలు, ఇండివిజువల్ ఫోటోలు, దిగి, తమ, సంబంధించిన ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ లో, షేరింగ్ చేయడంతో పాటు, వాట్సాప్ డీపీలో కూడా, తమ స్నేహితుల గ్రూప్ ఫోటోలను, పెట్టుకొని ఎంతో ఆనందంతో మురిసిపోయారు. ఇదంతా.. కందికల్ గేట్ చిత్తగుప్త దేవాలయం ఆవరణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో జరిగిన పూర్వ విద్యార్థుల హితైసుల మహా సమ్మేళనం కార్యక్రమంలో చోటు చేసుకుంది. గత 73 సంవత్సరాలుగా సరస్వతి విద్యా, మందిరాలు, సాంస్కృతి సాంప్రదాయాల తో కూడిన మెరుగైన విద్యానందిస్తున్నాయి. ఈ పాఠశాలలో చదువుకున్న, 1995 ఎస్ఎస్సీ పూర్వ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టులుగా, ప్రజలకు సేవ చేసే రాజకీయ నాయకులుగా, సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా, వ్యాపారవేతలుగా, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలుగా చేస్తూ, తమ చదువుకున్న పాఠశాల కీర్తి ప్రతిష్టలను, మరింత ఇమ్మడింప చేశారని, అందుకు, ఈ పూర్వ విద్యార్థుల కలయికనే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా, ఆనాడు తమకు విలువలతో కూడిన చదువులు చెప్పిన ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులను, ఘనంగా సత్కరించి, వాళ్లకు పాదాభివందలు చేసి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటోలు, సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం డీజే పాటలకు నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని మరింత వ్యక్తం చేశారు. 30 ఏళ్ల తర్వాత ఇలా ఒకేరోజు ఇంతమంది కలుసుకోవడం అనేది తాము నమ్మలేక పోయామని పలువురు పూర విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు.. లక్ష్మణ్, బి శ్రీనివాస్, జి శ్రీనివాస్, కే అమర్నాథ్, ఈ. శ్రీధర్ రెడ్డి, ఏం. శివకుమార్, సురేందర్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, సంజయ్ గౌడ్, బి శ్రీనివాస్, వీరేశం, దినేష్ పాండే, ప్రవీణ్, మధు, సాయిరాం, వెంకటరమణ, వి. అనిత రెడ్డి, సి ప్రియ, జి మాధవి, ఎల్ స్వప్న, ప్రసన్న, షీలా, ఎం. వందన, డి,వి,టి. సరిత, భబిత, బి. సప్న జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## 1991 మంది పోలీస్ సిబ్బందితో మూడవ విడత పంచాయతీ ఎన్నికల బందోబస్త్

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
పంచాయితీ మూడవ విడత ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమని ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ మండలాల్లో జరిగే మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1991మంది పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు అదనపు డిసిపిలు ఐదుగురు, ఏసిపిలు 16మంది, 29 ఇన్స్పెక్టర్లు,131మంది ఎస్.ఐలు, 120 మంది ఏ.ఎస్.ఐ/హెడ్ కానిస్టేబుళ్ళు 339, కానిస్టేబుళ్ళు 1218, హెూంగార్డ్స్ 258 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు,ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్.ఐ/ఏ.ఎస్.ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డులు విధులు నిర్వహిస్తారని, ఓటర్ల లెక్కింపు సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ఎన్ ఐ టి ఆధ్వర్యంలో.. వర్క్‌షాప్ 16 నుండి డిసెంబర్ 20





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
ఎస్ పి ఎ ఆర్ సి (విద్యా, పరిశోధన సహకారాన్ని ప్రోత్సహించే పథకం) కింద "సుస్థిర జీవశాస్త్ర మలినజల శుద్ధి, సమగ్ర వ్యర్థ నిర్వహణలో వినూత్న దృక్పథాలు" అనే అంశంపై ఆరు రోజుల అంతర్జాతీయ వర్క్ షాప్ 16 డిసెంబరు 2025న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (NIT) వరంగల్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని NIT వరంగల్ బయోటెక్నాలజీ విభాగం నిర్వహిస్తోంది. ఈ వర్క్‌షాప్ 20 డిసెంబరు 2025 వరకు కొనసాగనుంది.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్, NIT వరంగల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న పర్యావరణ సమస్యలను ఎదుర్కొనేందుకు సుస్థిరమైన, ఆధునిక జీవశాస్త్ర మలినజల శుద్ధి విధానాలను అనుసరించడం అత్యవసరమని తెలిపారు. పర్యావరణహిత సాంకేతికతల అభివృద్ధిలో మరియు నైపుణ్య మానవ వనరుల తయారీలో విద్యా సంస్థల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.ఈ అంతర్జాతీయ వర్క్ షాప్ NIT వరంగల్, IIT ఖరగ్పూర్, కెనడాలోని మెక్గిల్ యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ సురజ్బున్ సేవా, ప్రొఫెసర్ పి.వి. రావు (NIT వరంగల్), ప్రొఫెసర్ విజయ రాఘవన్ (మెక్గిల్ యూనివర్సిటీ, కెనడా), ప్రొఫెసర్ ఎం.ఎం. ఘంగ్రేకర్ NIT ఖరగ్పూర్) టీం లీడర్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రారంభ సమావేశంలో ప్రొఫెసర్ శ్రిష్ హరి సోనావనే, డీన్ (రిసెర్చ్ & కన్సల్టెన్సీ), ప్రొఫెసర్ కిరణ్ కుమార్, ఇన్చార్జ్ డీన్ (ఇంటర్నేషనల్ రిలేషన్స్ & అలుమ్ని అఫైర్స్), ప్రొఫెసర్ బి. రామా రాజు, బయోటెక్నాలజీ విభాగాధిపతి ప్రసంగించారు. వర్క్‌షాప్లో తొలి విశిష్ట ఉపన్యాసాన్ని ప్రొఫెసర్ విజయ రాఘవన్ అందిస్తూ, ప్రపంచ స్థాయిలో సుస్థిర మలినజల శుద్ధి, వనరుల పునరుద్ధరణపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. వర్క్‌షాప్ సమన్వయకర్త డా. సురజ్బున్ సేవా కార్యక్రమ వివరాలను వివరిస్తూ, ఈ వర్క్‌షాప్లో 21 గంటల నిపుణుల ఉపన్యాసాలు మరియు 9 గంటల ప్రయోగశాల శిక్షణా సెషన్లు ఉంటాయని తెలిపారు. ప్రారంభ కార్యక్రమం ప్రొఫెసర్ పి.వి. రావు అందించిన కృతజ్ఞతా వాక్యాలతో ముగిసింది.
దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు మరియు పరిశ్రమల నుండి మొత్తం 91 మంది పాల్గొనేవారు ఈ వర్క్‌షాప్లో పాల్గొంటున్నారు.

## ఆన్‌లైన్ టీచర్ ట్రైనింగ్ కోర్సుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
తెలంగాణ వ్యాప్తంగా ఉపాధి ఆధారిత ఉపాధ్యాయ శిక్షణ నైపుణ్య కోర్సుల కోసం నేషనల్ స్కిల్ అకాడమీ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఆన్‌లైన్ ఇ-లెర్నింగ్ ద్వారా అందించే మాంటిస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ, కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ వంటి కోర్సులు ఉన్నాయి. ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్- గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులు. ఆన్‌లైన్ శిక్షణ, పరీక్షల తర్వాత, విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికెట్‌లను అందుకుంటారు మరియు ప్రైవేట్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధి అవకాశాలను పొందుతారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాల కోసం www.nationalskillacademy.in లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా 9505800050ని సంప్రదించవచ్చున్నారు.

## ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ బాబు ఆలోచన

**విశాఖపట్నంఅమరావతి,డిసెంబర్16**
విశాఖ ప్రపంచానికే కేంద్రంగా తయారవుతుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు నుంచి పుట్టినది ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అని చెప్పుకొచ్చారు. మరికొద్ది నెలలో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభమవుతుందని.. మరో నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఏవియేషన్ బాగా ప్రాచుర్యం పొందుతోందన్నారు. మనదేశంలో ఏవియేషన్ అభివృద్ధి చెందుతుందంటే ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి ఏటా 12 శాతం గ్రోత్ రేట్‌తో ఏవియేషన్ రంగం ఎదుగుతోందన్నారు. సాధారణ వ్యక్తి విమానంలో ప్రయాణం చేసే స్థాయికి భారతదేశం ఎదిగిందని తెలిపారు. భవిష్యత్‌లో ఎయిర్ క్రాఫ్ట్ సంఖ్య ఎనిమిది వేలకు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏవియేషన్ విశ్వవిద్యాలయాలకు జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ కేంద్రంగా ఉంటుందని కేంద్రమంత్రి చెప్పారు.
ఏవియేషన్ రంగంలో శిక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వస్తారన్నారు. ఉత్తరాంధ్రలో పూసపాటి కుటుంబం ఉండడం అందరి అదృష్టమన్నారు. కోట్ల విలువచేసే భూమిని పూసపాటి కుటుంబం విద్యకు ఇస్తున్నారని తెలిపారు.

## డిసెంబర్ 18వ నుండి 31 వరకు జిల్లాలో లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్






**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 16**
డిసెంబర్ 18వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లాలో లెప్రసీ కేసులు గుర్తించడం అలాగే వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలియజేశారు. దీనికి సంబంధించి మంగళవారం జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బందితో జూమ్ సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఇందులో భాగంగా.., వైద్య ఆరోగ్యశాఖ ఏయన్ యంలు ,ఆశా కార్యకర్తలు ఉదయం 10 గంటల లోపు ప్రతి ఇంటింటికి తిరిగి వ్యాధి పట్ల అవగాహన కలిగించడంతో పాటు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని పరీక్షించడం జరుగుతుందన్నారు. కావున ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి సర్వేకు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలన్నారు. స్పర్శ లేని రాగి రంగు మచ్చలు గమనించిన వారు నిర్లక్ష్యం చేయకూడదన్నారు.
సంబంధిత సూపర్వైజర్లు ఈ సర్వే ని కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమమునకు సంబంధించిన సామాగ్రిని, కరపత్రములను సిబ్బందికి అందించడం జరిగిందన్నారు.
అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు మాట్లాడుతూ.. ఎవరికైనా చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలున్న, మన చర్మం రంగు కంటే తక్కువ రంగులో ఉన్నటువంటి మచ్చలున్న సిబ్బందికి తెలియజేయాలని, సిబ్బంది కుటుంబం లోని సభ్యులందరిని పరీక్షించాలని ,ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం మంచిదని, మిగతా వ్యాధులు లాగానే కుష్టు వ్యాధిని కూడా పరిగణించి చికిత్స తీసుకోవాలని అన్నారు. అనంతరం పీహెచ్సి ల వారీగా హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ,టీబీ, ఎన్ సి డి ,మాతా శిశు సంక్షేమం కార్యక్రమాలను సమీక్షించడం జరిగింది. అన్ని కార్యక్రమాలకు సంబంధించిన రిపోర్టులను తప్పనిసరిగా హెచ్ఎంఐఎస్ రిపోర్టులో నమోదు చేయాలని డిఎంహెచ్వో ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మహేందర్ డాక్టర్ హిమబిందు,డాక్టర్ ప్రభుదాస్ ,డాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ రుబీనా,జిల్లామాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి ,హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ .శ్రీనివాస్, డిపిఎంఓలు సతీష్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి దఫా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి





- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టమైన ఆదేశాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 16**
గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా మూడవ (చివరి) విడతలో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.కరీంనగర్ జిల్లాలో ఈ నెల 17వ తేదీన చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు.
ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు.హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు.
డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.
ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండి, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేయడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీఓ రమేష్ బాబు, జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి . మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి గిద్ద వారి సత్యనారాయణ ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# వేకువజామునే ప్రజలను కలిసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్

- సమస్యలను సవినయంగా వింటూ పరిష్కారం
- భవిష్యత్తుపై ప్రజలకు భరోసా




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 16:**
రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని పట్టణం లోని పలు డివిజన్లలో మంగళవారం తెల్లవారుజామునే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యటించారు. బైక్ పై వెళ్లి ప్రజలను కలిసి భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన ప్రజా పాలన నేపథ్యంలో ఇంటింటికి, గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వారు చెప్పే సమస్యలను సవినయంగా ఉంటూ పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని సిక్కుల వాడా, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ పరిసర ప్రాంతాలలో బైక్ పై తిరుగుతూ ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మీ కుటుంబంలో ఒకడిగా ఉండే తనకు ఎప్పటికప్పుడు సమస్యలు వివరించాలని సూచించారు. అనంతరం వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఇల్లు లేని వారికి ఇంటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్ లైట్స్, మంచినీటికి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అభివృద్ధి దిశగా వెళ్లే తనకు అడ్డంకులు ఎన్ని ఎదురైనా ఎదుర్కొని ప్రజా శ్రేయస్సు ధ్యేయమని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తాత్కాలికంగా జరిగే కొన్ని ఇబ్బందులకు భవిష్యత్తులో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ఇందుకోసం కోట్లాది రూపాయల నిధులను కూడా సమీకరించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు ఉన్నారు.

# ఆర్జీ 1 ఏరియాలో పర్యటించిన సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 16:**
సింగరేణి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు నూతనంగా బాధ్యతలు తీసుకొని తొలిసారిగా మంగళవారం అర్జీ ఏరియా పర్యటనకు వచ్చిన సందర్భముగా అర్జీ 1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఏరియా జిఎం లలిత్ కుమార్ శాలువా కప్పి మొక్కను అందచేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఎస్ అండ్ పీసీ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడి, సేక్యూరిటి సిబ్బంది బొకే అందించి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.బాలరాజు భద్రతా సిబ్బంది పనితీరు, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, సౌకర్యాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్జీ 1 ఏరియాలో ఓ.సి.5 చెక్ పోస్టును తనిఖీ చేశారు. అక్కడ కోల్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన లారీలను చెక్ అవుట్ ఎలా చేయాలి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కి వివరించారు. అక్కడినుండి సెంట్రల్ స్క్రాప్ యాడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భద్రతా సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సంస్థ భద్రతా వ్యవస్థలో సెక్యూరిటీ గార్డుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భద్రతా ప్రమాణాలను కఠినంగా పాటిస్తూ, సంస్థ ఆస్తులు, సిబ్బంది రక్షణే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. అలాగే సిబ్బంది సంక్షేమానికి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జియం చంద్ర శేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, హన్మంతరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్స్ చంద శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్ అలీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ

# మా నాన్నను మానేపల్లి గ్రామ పంచాయితీ ఏడవ వార్డు సభ్యునిగా గెలిపించండి

- చరవాణి ద్వారా తెలిపిన వార్డు సభ్యుడు తనయుడు దాసరి నిత్విక్







**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 16**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రం మానేపల్లి గ్రామంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో వార్డు సభ్యుడిగా ఏడవ వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ నుండి వేసినటువంటి దాసరి అనిల్ కుమార్ అయినటువంటి తన తండ్రిని గెలిపించాలని తెలుగు వెలుగు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రతినిధి కి చరవాణి ద్వారా తన తనయుడు తన తండ్రి నీపిగెలిపించాలన గెలిపిస్తే మానేపల్లిగ్రామాన్ని అభివృద్ధి కింద విధంగా తన తండ్రి కృషి చేస్తారని మానపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అందుగులపల్లి శ్రీనివాస్ వారి తాత అని చిన్నారుడు మాట్లాడడం తోనే తెలుగు వెలుగు ప్రతినిధి స్పందించడంతోనే వార్త ప్రచురణ చేయడం జరుగుతుందని మానేపల్లి గ్రామ ఓటర్ మహాశయులు మా తాతను మానేపల్లి సర్పంచ్ గా గెలిపించాలని ప్రతి ఒక ఓటరు ఓటరు మహాశయులను కోరుకుంటున్నానని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఎన్నో అభివృద్ధి పనులను చేసుకోవచ్చు నని నా చిట్టి నాలుకతో చెప్పడం జరుగుతుందని బాలవాకు బ్రహ్మ వాక్కుగాఅందరం బాగుండాలని నాకు తెలిసి తెలియని వయసులోనే మా తాత అందుగులపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి మానేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన ఆయనను అందరి మానేపల్లి గ్రామ ఓటర్ల దీవెనలతో మానేపల్లి ఓటర్లు ఓటు వేసి మరి గెలిపించాలి అని కోరుకుంటున్నాను అని ఎవరిని ఉద్దేశించి సంభాషించి మాట్లాడడం లేదు నేను అతి చిన్న వయసు ఇలాంటి మాటలు మాట్లాడడం అతికొద్దా వయసులో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను మానేపల్లి ఓటర్లనేతల చిన్నారి కుర్రాడినని గాతెలియజేశారు నేడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో మా తాత అయినటువంటి అందుగులపల్లి శ్రీనివాసును కచ్చితంగా గెలిపిస్తారు అని నమ్మకంతో బాలవాకు బ్రహ్మ వాకు అనే నిదానంతోనే పత్రిక మహా శైలు అయినటువంటి తెలుగు వెలుగు ప్రతినిధి పొన్నం ఆంజనేయులు గౌడ్ తెలపడంతో ఆయన మానేపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందే విధంగానే ఆయన పత్రిక ముఖంగా వారి యొక్క పత్రికలో ప్రచురణ చేయడం జరిగింది అని మానేపల్లి ఓటర్లు కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడిన అందుగులపల్లి శ్రీను వాస్ కు ఓటు వేసి గెలిపిస్తే రానున్న రోజుల్లో మానేపల్లి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసుకోవచ్చని పార్టీ కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు

# హైదరాబాద్‌లో అమానవీయ ఘటన.. ఏడేళ్ల కూతురిని మూడో అంతస్తు నుంచి తోసేసిన తల్లి



**వివరాలు:**
హైదరాబాద్ మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వసంతపురి కాలనీలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. తల్లి మోనాలిసా తన ఏడేళ్ల కూతురు షారోన్ మేరీని మూడో అంతస్తు పై నుంచి కిందకు పడేసినట్లు సమాచారం.
ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన చిన్నారిని కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కొద్దిసేపటికే షారోన్ మేరీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.
సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. తల్లి మోనాలిసాను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ దారుణ ఘటనకు గల కారణాలపై పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 16**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న సంపూర్ణ అనారోగ్యంతో గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది,ఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు అందరూ కలిసి 45,500/- నగదును ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు,ఈ సహాయం స్వర్గీయ సంపూర్ణ కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ వరుణ తెలిపారు, వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, మరియు ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు రమ,మనీ,ఆశ కార్యకర్తలు దీపిక,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తి కంటి ఆసుపత్రికి IDBI బ్యాంకు భారీ విరాళం




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 16**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు %×ణదీ×% బ్యాంకు వారు 74,08,700 రూపాయల భారీ విరాళం %జూ=% కింద అందచేశారు. ఈ విరాళం నూతనము నిర్మిస్తున్న రెటీనా డిపార్ట్ మెంట్ లో మాడ్యులర్ 3 ఆపరేషన్ థియేటర్లకు , అశోక్ ల్యాండ్ బస్ గురించి ఈ డబ్బును విరాళంగా అందచేశారు. కంటి ఆసుపత్రి లో క్యాట్రాక్ట్ ఆపరేషన్లతో పాటు గ్లకోమా, మెల్లకన్ను , రెటీనా వంటివి కరీంనగర్ లో అందుబాటులో లేని సేవలు ఆసుపత్రిలో లభ్యం అని,ప్రతి గురువారం ఎవరు వచ్చినా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తాం(తెల్ల రేషన్ కార్డు , 50 ఇయర్స్ వయసు తప్పనిసరి). రెటీనా డిపార్టుమెంటు సుమారుగా 5 కోట్ల బడ్జెట్ తో ప్రారంభిస్తున్నాము. ఈ సేవ కేవలం హైదరాబాద్ లో మాత్రమే లభ్యం అని ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి తెలిపారు.
ఈ కార్యక్రమంలో చిదుర సురేష్, ప్రకాష్ హెూల్లా, బొమ్మ పవన్ కుమార్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్. టి. మురలీధర్ రావు, ముక్క శరత్ కృష్ణ, మ్యాడం శివకాంత్ పాల్గొన్నారు.

# కన్నవారిని రోడ్డున వదిలేస్తే కఠిన చర్యలు: వీసీ సజ్జనార్



తల్లిదండ్రుల బాగోగులు చూడటం బిడ్డల కనీస ధర్మం
వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, హింసించినా ఉపేక్షించేది లేదు
దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధులకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది
మీరు ఒంటరి వారు కాదు, మీ భద్రత, శ్రేయస్సు మాకు ముఖ్యం- సజ్జనార్

# మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఇనుము కంచె భద్రత

**– కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో 111 గ్రామ పంచాయతీలకు కట్టుదిట్టమైన బందోబస్తు**
**– 877 మంది పోలీసులతో శాంతిభద్రతల రక్షణ ని– సీపీ గౌస్ ఆలం**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిర్వహించనున్న మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిగా ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఇనుము కంచె తరహా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం స్పష్టం చేశారు. ఎన్నికల బందోబస్తుపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి. సైదాపూర్ మండలాలలో మొత్తం 111 గ్రామ పంచాయతీలు, 1034 పోలింగ్ కేంద్రాల్లో మూడవ దశ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి స్థాయి భద్రత



కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ప్రతి మండలానికి ఏసీపీ – క్రిటికల్ కేంద్రాలకు అదనపు బలగాలు**

ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారి బందోబస్తుకు నేతృత్వం వహిస్తారని, సున్నితమైన మరియు అధిక పోలింగ్ కేంద్రాలు ఉన్న మండలాల్లో ఇద్దరు ఏసీపీలు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గత సంఘటనలను ఆధారంగా తీసుకుని గుర్తించిన సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు, వెబ్‌కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్ల ద్వారా కఠిన నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**స్టాటిక్ – మొబైల్ బందోబస్తు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్**



ప్రతి పోలింగ్ కేంద్రంలో స్టాటిక్ పోలీస్ పార్టీ, ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా బందోబస్తు ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతి మండలానికి ఏసీపీ ఇన్‌చార్జిగా ఉండేలా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి, పూర్తి రైట్ గేర్‌తో ఉన్న స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులను సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.

**100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధం – మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు**

పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు నిషేధం అని స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి పూర్తిగా నిషేధమని హెచ్చరించారు.



**877 మంది పోలీసులతో భారీ బందోబస్తు**

ఈ దశ ఎన్నికల బందోబస్తు కోసం మొత్తం 877 మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించామని తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సైలు/హెడ్ కానిస్టేబుళ్లు, 460 కానిస్టేబుళ్లు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178 హోంగార్డులు, 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులు, అదనంగా ఎన్‌సీసీ సభ్యులు కూడా విధుల్లో పాల్గొంటున్నారని వివరించారు.

**వైర్‌లెస్ నిఘా – బ్యాలెట్ బాక్సులకు కట్టుదిట్టమైన రక్షణ**

ఐదు మండలాల్లో అదనపు రిపీటర్లు, బేస్ సెట్లు ఏర్పాటు చేసి వైర్‌లెస్ కమ్యూనికేషన్‌ను అత్యంత బలంగా ఉంచామని తెలిపారు. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియను పోలీసుల నిరంతర నిఘా, కఠిన భద్రతల మధ్య నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 అమలు – విజయోత్సవ ర్యాలీలకు నిషేధం**

శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ( బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. ఎన్నికల అనంతరం అదే రోజున విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు పూర్తిగా నిషేధం అని కఠిన హెచ్చరిక జారీ చేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలి అని సీపీ గౌస్ ఆలం కోరారు.

## ఆర్జీ 1 జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 16:**
గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఆర్జీ 1 జిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎం ప్రెస్ క్లబ్ సభ్యులను పరిచయం చేసుకొని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేవరనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాంసుందర్ ను శాలువాలతో సన్మానం చేసి పూలా బొకేను బహుకరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జియం మాట్లడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ సింగరేణి సంస్థ ద్వారా పారిశ్రామిక సత్ సంబందాలు మెరుగుపరుచుటకు పత్రిక ముఖంగా ఎల్లవేళలా తమకు తోడ్పాటు సహాయ సహాకారాలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి కార్యవర్గం సభ్యులు జియం లలిత్ కుమార్ కి శాలువాలతో సన్మానం చేసి బోకే అందజేశారు. ఈ కార్యక్రములో యస్.ఓ టు జియం చంద్రశేఖర్, డి.వై పియం వేణు, సీనియర్ పివో హనుమంతరావు, నూతనముగా ఎంపికయిన ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు డి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్, కోశాధికారి టీ.రాజకుమార్, ఉపాధ్యక్షులు తగరపు శంకర్, కేఎస్ వాసు, ఇజగిరి శ్యాం, జాయింట్ సెక్రెటరీ మామిడి అశోక్, బిక్షపతి, కార్యవర్గ సభ్యులు తిరుపతి రెడ్డి, బొల్లం మధుబాబు, జడల సంపత్, నరేందర్ రెడ్డి, దెబ్బేట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16**
సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించిన సుడా చైర్మన్ గ్రామాల సమస్యలు,అభివృద్ధి పై సుడా చైర్మన్ తో చర్చలు కలిసి నడుద్దాం మంత్రుల సహకారంతో , సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
నూతనంగా ఎన్నికైన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు.జిల్లా మంత్రుల సహకారంతో , సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య,దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి,ఏలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు,జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ,బహదూరా?న్ పేట్ సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,వేల్పుల రవీందర్ రావు,మీసాల సాయిలు,బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి హామీ' ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు

**– మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సుడా చైర్మన్**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16**
బీజేపీయేతర పాలిత రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడానికి కుట్ర కొత్త బిల్లులో కనీసం కూలీ రేట్లు పెంచాలన్న సోయి కూడా లేని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ లోని కేంద్ర మంత్రులు, ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలి ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాది హామీ పథకం కొత్త బిల్లుపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్ 20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.



నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఒక్క పథకం తీసుకురాకపోగా ఉన్న పథకాలను తొలగిస్తోందని అన్నారు. పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని అన్నారు.. పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,మేకల నర్సయ్య,రమణా రెడ్డి,సుదర్శన్,మేరాజ్,మాసుం ఖాన్, తోట అంజయ్య,బషీర్, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్,బషీర్,భారీ,సాయిరాం, ఉప్పరి అజయ్,యోనా తదితరులు పాల్గొన్నారు.

## శరీర దానంకు తల్లి, బిడ్డ అంగీకారం..!

**– ఆదర్శంగా నిలిచిన తల్లి, బిడ్డ**
**– అభినందించిన సదాశయ ఫౌండేషన్**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 16:**
తల్లి చూపిన దారి.. కూతురు ఎంచుకున్న గమ్యం.. మానవత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచి శభాష్ అనిపించుకున్నారు తల్లి, బిడ్డ. రామగుండం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సామ శిరీష, ఆమె తల్లి శారద తీసుకున్న నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తమ మరణానంతరం నేత్రాలు, అవయవాలతోపాటు శరీరాన్ని కూడా దానం చేస్తామని ప్రకటిస్తూ మానవత్వానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న శిరీష, విద్యతో



పాటు విలువలు కూడా బోధించాల్సిన బాధ్యతను ఆచరణలో చూపించారు. మంచిర్యాలలో నివసిస్తున్న ఆమె తల్లి శారద%ౌ% సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవయవదాన అవగాహన కార్యక్రమాల ప్రభావంతో ఈ మహత్తర నిర్ణయానికి వచ్చారు. మరణానంతరం ఇతరులకు చూపు, జీవితం అందించడంతో పాటు మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా శరీరాన్ని దానం చేయాలని శారద తన కూతురు శిరీషకు తెలియజేశారు. తల్లి ఆలోచనను గౌరవించిన శిరీష కూడా అదే బాటలో నడుస్తానంటూ తల్లితో పాటు తాను కూడా అవయవాలు, శరీరాన్ని దానం చేస్తానని అంగీకరించారు. ఈ మేరకు మంగళవారం ఎన్టీపీసీ కృష్ణా నగర్‌లో తల్లి, బిడ్డ ఇద్దరూ తమ అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, జిల్లా సలహాదారు తడబోయిన్ను రామన్న వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఆదర్శ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రఘురాం తదితరులు ప్రశంసించారు.

## మానవసేవయే మాధవ సేవ

**– టిడబ్ల్యూజేఎఫ్ (H-2843)**
**– సకాలంలో చికిత్స అందింపజేసి ప్రాణాలు కాపాడిన నేతలు..**
**– టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి, ఫెడరేషన్ బృందానికి పలువురి ప్రశంశలు.**

**తెలుగు వెలుగు ప్రతినిధి ఖమ్మం,16 డిసెంబర్:**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ నేతలు యూనియన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సమాచారం అందించగా... ఆసుపత్రి వైద్య ఉన్నత అధికారులు స్పందించే విధంగా చర్యలు చేపట్టి మెరుగైన చికిత్సను అందింపజేసి ఆ గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాలను కాపాడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు సర్వత్ర ప్రశంసల వెల్లువ



వెల్లువెత్తింది..
వివరాల్లోకి వెళితే.. ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్‌లోని వినాయకుడి గుడి వద్ద, గుర్తు తెలియని ఓ వ్యక్తి అస్వస్థతకు గురై, పెరాలసిస్ లక్షణాలతో క్షీణించిన స్థితిలో కనిపించాడు. అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు ఈ పరిస్థితిని గమనించి, అతని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా, వణుకుతున్న గొంతుతో మాట్లాడలేని పరిస్థితిలో ఉండటంతో పూర్తి సమాచారం ఇవ్వలేక పోయాడు. అతడు ఆకలితో ఉన్నాడని గుర్తించిన ఆటో డ్రైవర్లు వెంటనే భోజనం పార్సల్ తెప్పించి మానవీయతతో అతనికి ఆహారం అందించారు. ఈ విషయాన్ని అంబులెన్స్ డ్రైవర్ ఎర్ర గంగాధర్‌కు



తెలియజేయగా, ఆయన టి.డబ్ల్యూ.జే.ఎఫ్ కార్యవర్గ సభ్యుడు, టీజీ%-%24 ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ శ్రీధర్ ద్వారా జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన, జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్‌ను జిల్లా అద్యక్షులు, చక్రవర్తి, యూనియన్ కార్యవర్గ సభ్యుడు టీజీ 24 చానెల్ జర్నలిస్ట్ శ్రీధర్ లు ఫోన్‌లో సంప్రదించి, పరిస్థితిని వివరించారు.. వారి సూచన మేరకు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ నరేందర్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించి సిబ్బందిని అక్కడికి పంపించారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ఆ గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్నాడు. ప్రస్తుతం అతనికి ఆరోగ్య ఆరోగ్య పరిస్థితితి నిలకడగా ఉందని వైద్య అధికారులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడిన వారిలో పరోక్ష సహాయ సహకారాలు అందించిన ఆటో డ్రైవర్ల, అంబులెన్స్ డ్రైవర్ గంగాధర్ లకు టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమయోచిత స్పందన పట్ల పలువురు మేధావులు, విద్యా వంతులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సర్పంచులను ఉపసర్పంచ్లను వార్డ్ నెంబర్లను సన్మానించిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

**తెలుగు వెలుగు మల్యాల డిసెంబర్16**



జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గం లోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లను సన్మానించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఎమ్మెల్యేలతో సంబంధం లేకుండా గ్రామపంచాయతీ అకౌంట్లోకి నిధులు వస్తాయని సర్పంచ్ లు మరియు పాలకవర్గ సభ్యులు ఎవరి బెదిరింపులకు భయపడవలసిన అవసరం లేదని అన్నారు.బి ర్ స్ పార్టీ అన్ని విధాలుగా నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని మళ్లీ తిరిగి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేసే వరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు బి ర్ స్ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం

**తెలుగు వెలుగు కరీంనగర్, డిసెంబర్ 16**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 16, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.ఎన్నికల వివరాలు:

మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

- గ్రామ పంచాయతీలు: 111
- మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034,ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.?బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.?స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ను కేటాయించారు. ఈ ఫోర్స్లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్తో సిద్ధంగా ఉంటారు.?పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది కేటాయింపు:

మూడవదశ ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు,



35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హెూంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.కమ్యూనికేషన్ నిఘా: సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.?నిషేధాజ్ఞలు: శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.?విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.?సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర...



**గంభీరావుపేట డిసెంబర్ 16 తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి సన్నిధానం నుంచి అయ్యప్ప మాలధారణ స్వాములు ముస్తాబాద్ అయ్యప్ప సన్నిధానం వరకు 18 కిలోమీటర్లు మాలాధారణ స్వాములు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ శాంతి స్వరూపుడు శ్రీ శ్రీ శ్రీ రాజు గురుస్వామి నేతృత్వంలో గంభీరావుపేట అయ్యప్ప సన్నిధానం నుంచి ప్రతి ఏటా ముస్తాబాద్ హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానం వరకు పాదయాత్ర చేపట్టారు. దిన దినం అయ్యప్ప కన్య స్వాములు మాలధారణ వేసి అయ్యప్ప కృపాకటాక్షాలతో గంభరావుపేట ప్రజలంతా పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు గౌడ్. వెంకటేష్ .భరత్. బాల కృష్ణ. నవీన్ మధు. రకిన్ కుమార్. మహేష్. భాను విగ్నేష్. అయ్యప్ప కన్య స్వాములు పాదయాత్రలో పాల్గొన్నారు.

## సర్పంచిగా ప్రమాణ స్వీకార మహెూత్సవానికి హాజరుకావాలి

**- పుష్పగుచ్ఛం అందజేసిన దోమకొండ సర్పంచ్ ఐరెని నరసయ్య**

**దోమకొండ నవంబర్ 16 తెలుగు వెలుగు**





ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ని కలసి పుష్పగుచ్ఛం అందజేసిన దోమకొండ సర్పంచ్ ఐరేణి నరసయ్య దోమకొండలో ఈనెల 20న సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా అట్టి ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారికి, రాష్ట్ర నాయకులు ఇలియాస్ గారి కి పుష్పగుచ్ఛం అందజేసి విన్నవించారు. దోమకొండ గడికోట వారసులు కామినేని శోభన, అనిల్ కుమార్ గారికి,మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ గార్లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ప్రమాణ శ్రీకారోత్సవ కార్యక్రమానికి హాజరవుతామని తెలిపినట్లు ఐరేని నర్సయ్య చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, బత్తిని సిద్ధ రాములు, బుర్రి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సర్పంచులకు మంత్రి కొండా సురేఖ ఘన సన్మానం

**తెలుగు వెలుగు హన్మకొండ**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పుతో ఘన విజయం సాధించిన మూడు గ్రామాల కొత్త సర్పంచులను తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్గా రడం భరత్ కుమార్, మనుగొండ గ్రామంలో పేర్ల శ్రావణ్, సూర్యతండా గ్రామంలో భానోతు రాఘవేంద్ర విజయం సాధించగా, వారిని మంత్రి అభినందించారు. ఓట్ల మెజారిటీ వివరాలు ఇలా ఉన్నాయి: రాంపురంలో రడం భరత్ 72 ఓట్ల, సూర్యతండాలో భానోతు రాఘవేంద్ర 24 ఓట్ల, మనుగొండలో పేర్ల శ్రావణ్ 164 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థులపై గెలుపొందినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలిచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధి దిశగా అంకితభావంతో పనిచేయాలని విజేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అబ్దుల్ సోఫియాన్ కు ఐదు లక్షల ఎల్ ఓ సి అనిధించిన పైడి రాకేష్ రెడ్డి



**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు**

**ఆర్మూర్, తెలుగు వెలుగు డిసెంబర్ (16)**

ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 28వ వార్డు సంబంధించిన అబ్దుల్ సోఫియాన్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి చికిత్స నిమిత్తం ఆయనకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఐదు లక్షల ఎల్ఓసిని టెన్షన్ చేయించడం జరిగింది. బీజేపీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఏ సమస్యలు వచ్చిన ప్రజలు తమ దృష్టికి తేవాలన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లక్ష్యం పట్టణంలోని 36 వార్డులకు సంబంధించినటువంటి ఏ సమస్య అయినా మాకు తెలియజేస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల శీను, జాగీర్దార్ శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు తిరుపతి నాయక్, ఖాందేష్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు దొండి ప్రకాష్, చిన్న రెడ్డి, కార్యదర్శులు కుమార్, ప్రసన్న గౌడ్, గోపికృష్ణ, మనీ మరియు తదితరులున్నారు.

## ముస్లాపూర్ గ్రామ సర్పంచిగా పడిగే జ్యోతి

**- నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**

**- గ్రామ ప్రజలకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటూ వారికి సేవ చేసుకుంటా**



ఆందోల్ నియోజకవర్గం అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పడిగే జ్యోతి 225 ఓట్లతో సర్పంచిగా ఘనవిజయం సాధించింది.గ్రామ ప్రజలు నన్ను ఆదరించి నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉండి మీ సేవలో ముందుంటానని పడిగజ్యోతి అన్నారు. నన్ను గెలిపించిన అధికారిక అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు గ్రామ పెద్దలకు యువకులకు మహిళలకు ముఖ్యంగా పార్టీ యూత్ కార్యకర్తలకుప్రతి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చిన మీ బిడ్డగా పరిష్కరిస్తాను నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని పడిగె జ్యోతి అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**గంభీరావుపేట డిసెంబర్ 16 తెలుగు వెలుగు**



గంభీరావుపేట మండలం కేంద్రానికి చెందిన మన వార్త రిపోర్టర్ మిట్టపల్లి బాలరాజు గత 15 రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం రోజున మరణించారు. వారికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. నిరుపేద కుటుంబమైన వారికి టి యు డబ్ల్యూ జే ఐజేయు అధ్యక్షుడు అబ్దుల్ రహీం కార్యవర్గ సభ్యులు అరిగే రమేష్, పల్లె శ్రీనివాస్, అర్జున్ రెడ్డి తోపాటు మాజీ అధ్యక్షుడు పాపా గారి యాదగిరి గౌడ్, బొంగు మల్లేశం సంతోష్ లతో కలిసి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు నగదు అందజేశారు.

# నేపాల్ సరిహద్దుల నుండి స్వగ్రామ సేవ దాకా.. లక్షల వేతనాన్ని కాదని మాతృభూమి కోసం కదిలిన MEIL మేనేజర్!

**- వ్యూహరచనలో మేటి.. నిజాయితీలో సాటి: అసాధ్యమైన వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన నిస్వార్థ సైనికుడు కొనకళ్ళ సత్యనారాయణ.**

**అశ్వారావుపేట, డిసెంబర్ 16 తెలుగు వెలుగు**

ఇది కేవలం ఒక ఇంజనీర్ ఉన్నత స్థానానికి ఎదిగిన కథ కాదుబీ ఇది కోట్లాది రూపాయల ప్రాజెక్టులను నడిపిస్తూనే, తన మాతృభూమిపై, తాను నమ్మిన సిద్ధాంతంపై చూపించిన అచంచలమైన నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఆయనే కొనకళ్ళ సత్యనారాయణ. వృత్తిరీత్యా దేశ సరిహద్దుల్లో ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టిస్తున్నా, ప్రవృత్తిలో మాత్రం మట్టి మనుషుల సంక్షేమం కోరే నిఖార్సైన నాయకుడు.

**ఉన్నత వృత్తి.. అసాధారణ నేపథ్యం**

కొనకళ్ళ సత్యనారాయణ దేశంలోనే మౌలిక సదుపాయాల రంగంలో అగ్రగామి సంస్థ అయిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (%వీజు×ూ%) లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల నిర్వహణలో ఆయన నైపుణ్యం, అంకితభావం అపారం. ప్రస్తుతం ఆయన బీహార్ రాష్ట్రంలో, నేపాల్ సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేతృత్వం వహిస్తున్నారు. ఆ కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో వేల మందిని నడిపించే నాయకత్వ పటిమ ఆయన సొంతం. అయితే, ఎంత ఎత్తుకు ఎదిగినా ఆయన హృదయం మాత్రం ఎల్లప్పుడూ తన స్వగ్రామం అశ్వారావుపేట మండలం, తిరుమలకుంటతోనే ముడిపడి ఉంది.

**వేతన నష్టాన్ని లెక్కచేయని నిస్వార్థం**

సత్యనారాయణ నిబద్ధతకు, కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయనకున్న విశ్వాసానికి సాటి లేదు. నేటి కాలంలో పదవుల కోసం, పైసల కోసం రాజకీయాలు చేసే వారు పెరిగిపోతున్న తరుణంలో, ఆయన ఒక అరుదైన బాటను ఎంచుకున్నారు.నేపాల్ సరిహద్దు ప్రాంతాల నుండి స్వగ్రామానికి చేరుకోవడానికి వందల కిలోమీటర్ల ప్రయాణం. ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయిలో ఉండి, భారీ వేతనాన్ని సైతం లెక్కచేయకుండా, కేవలం పార్టీ కోసం పది రోజుల ముందే సెలవు తీసుకుని రావడం ఆయన అంకితభావానికి నిదర్శనం.ఆయన రాక వెనుక ఉన్న లక్ష్యం ఒక్కటేఎటువంటి పదవి ఆశించకుండా, వ్యక్తిగత లాభాన్ని కోరకుండా, కాంగ్రెస్ జెండా తన గడ్డపై రెపరెపలాడాలనే సంకల్పం.



**క్లిష్ట పరిస్థితుల్లో 'ఛాణక్య' వ్యూహం**

కొనకళ్ళ సత్యనారాయణ హార్డ్ వర్క్, నిజాయితీ ప్రజల్లో ఆయనకు తిరుగులేని విశ్వసనీయతను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా రాజకీయంగా ఎంతో క్లిష్టమైన, గెలుపు కష్టమనుకున్న 6వ వార్డు, 3వ వార్డులలో ఆయన తనదైన శైలిలో ప్రచారం చేసి ప్రజల మనసు గెలుచుకున్నారు.

"పదవి ముఖ్యం కాదు, మనం చేసే పనిలో నిజాయితీ ఉంటే ప్రజలే మనల్ని నడుపుతారు" అని నమ్మే సత్యనారాయణ, కేవలం మాటలతో కాకుండా చేతలతో ఆ వార్డుల్లో పార్టీ పట్టును పెంచారు.ఆయన పర్యవేక్షణలోనే సర్పంచ్ అభ్యర్థి కోర్సా రాజేష్ అఖండ విజయం సాధించడం,సత్యనారాయణ రాజకీయ వ్యూహరచనకు, ప్రజలతో ఆయనకున్న అనుబంధానికి నిదర్శనం.

**నాయకుడి నమ్మకం.. ప్రజల గుండెల్లో స్థానం**

"ప్రజల్లో, యువతలో 'నీతి, నిజాయితీకి మారు పేరు' కొనకళ్ళ సత్యనారాయణ" అనే పేరు బలంగా నాటుకుపోయింది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టిలో కూడా సత్యనారాయణ అత్యంత నమ్మకస్తుడైన, విలువలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. తిరుమలకుంట గ్రామంలో ఆయన మాటకైనా, బాటకైనా ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది.వృత్తిపరమైన జీవితంలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగినా, కష్టకాలంలో తన గ్రామానికి, తన నమ్మిన సిద్ధాంతానికి అండగా నిలబడాలనే ఆయన తపన నేటి యువతకు ఒక గొప్ప పాఠం. శ్రమశక్తికి, నిజాయితీకి నిలువెత్తు రూపం కొనకళ్ళ సత్యనారాయణ అనడంలో సందేహం లేదు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన టీపీసీసీ సోషల్ మీడియా టీం

**తెలుగు వెలుగు దమ్మపేట మండల ప్రతినిధి డిసెంబర్ 16**



దమ్మపేట మండలంలోని 31 పంచాయతీలలో, వార్డ్ మెంబర్లుగా సోషల్ మీడియా మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాపాలన కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ అహ ర్ణిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం వారి విజయానికి బాటలు వేయడంలో కీలకపాత్ర పోషించారు దమ్మపేట సర్పంచ్ అభ్యర్థి అయినటువంటి పగడాల రమాదేవి రాంబాబు గెలుపుకు దమ్మపేట టౌన్ సోషల్ మీడియా ఇంచార్జ్ జెట్టి వెంకటేష్ నాయుడు ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఇంటింటి ప్రచారం బైక్ ర్యాలీలను ఉత్సాహంగా పాల్గొంటూ గెలుపులో భాగమై ఉన్నారు దమ్మపేట మండలం టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ అహ్మద్ రషీద్ వారిని అభినందించారు దమ్మపేట సర్పంచ్ గా గెలిచిన పగడాల రమాదేవి రాంబాబు,ను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా విజయ్ దివస్ వేడుకలు




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 16**

అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విజయ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమర జవాన్ల చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకుని నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయ్ దివస్ అనగానే అందరికీ స్ఫూర్తి వస్తుందని , సైనికుల యొక్క త్యాగాలు స్ఫూర్తి నింపుతుందని తెలుపుతూ పాకిస్తాన్ చెరలో బందిగా ఉన్నటువంటి బంగ్లాదేశ్ కు విముక్తి పొందినటువంటి రోజు అని , సైనికులందరికీ పౌరులందరికీ గొప్ప రోజని చెప్పారు.

1970లో కరడు కట్టిన పాకిస్తాన్ పై భారత్ సాధించిన అపూర్వ విషయం ఒకటి గుర్తు వస్తుందని ఆ విజయంతో బంగ్లాదేశ్ ఆవిర్భవించిందని, భారత అమర జవాన్ త్యాగాలు పునాదులపై బంగ్లాదేశ్ పుట్టిందని

విజయ్ దివస్ భారత చరిత్రలో సువర్ణఅక్షరాలతో లిఖించబడినదని, భీకరంగా జరిగినటువంటి యుద్ధంలో పాక్ సైన్యం భారత్ ముందు యుద్ధం చేయలేక చేతులెత్తేసిందని చెప్పారు.

ఈ సంవత్సరం 54 విజయ్ దివస్ గా జరుపుకుంటున్నామని , ప్రతి ఒక్కరు వీర సైనికులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలు వారిని విముక్తి చేయాలని అనేకమార్లు విన్నవించారని , వేడుకున్నారని చెప్పారు. వారి యొక్క దయనీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని భారత్ పాకిస్తాన్ సైన్యంతో పోరాడి బంగ్లాదేశ్ ను విముక్తి చేసింది అని చెప్పారు. జై జవాన్ - జై జై జవాన్ %ు% జయహొ భారత్ - జయహొ జవాన్ నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలి రండి

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16**



హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం హనుమకొండ జిల్లా న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం శోచనీయమని, 80 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని ఆయన అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హాజరవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్, మల్లెల భాస్కర్, హనుమకొండ జిల్లా కన్వీనర్ ముచ్చు రాజేందర్, హనుమకొండ బార్ కన్వీనర్ పూసపెల్లి శ్రీనివాస్, న్యాయవాదులు సిరబోయిన శ్రీనివాస్, చింత సాంబశివరావు, సూరం నరసింహా, అంబేద్కర్, కవిత, చింత నిఖిల్, శివకుమార్ యాదవ్, ఎగ్గడి సుందర్ రామ్, రమేష్, పూస రవీందర్, రామకృష్ణ, గంధం శివ, అనిల్, రాచకొండ ప్రవీణ్ కుమార్, అక్రమ్, కొంగర సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదరను కలిసిన సర్పంచ్- ఉప సర్పంచ్

**-గ్రామ అభివృద్ధికి తోడ్పడి సమస్యలు తీర్చాలి..పైరవీలు ఆపండి..!**
**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**

గ్రామపంచాయతీ ఎన్నికలు రెండో విడత ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. ఆందోల్ మండలం రాంసాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి హనుమంతు 447ఓట్ల మెజారిటీ తో గణ విజయం సాధించి సర్పంచ్ పెదవిని కైవసం చేసుకున్నారు. మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన సర్పంచ్ హనుమంతు,ఉప సర్పంచ్ పృథ్వి సాగర్ రెడ్డి,రాంసానపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిషన్ వర్మ,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ ,సాలె కృష్ణా ,అంజా గౌడ్, యువ నాయకులు ,కార్యకర్తలు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం కృషి చేసి గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడని మంత్రి దామోదర రాజనర్సింహ వారికి సూచించారు

# జవహర్ నగర్ సమస్యలకు పరిష్కార మార్గం చూపించండి.

**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 16 తెలుగు వెలుగు**

మేడ్చల్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ సర్కిల్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ మీని భారత దేశంగా పిలువబడుతుందని ఇక్కడ సుమారు150 కాలనీల్లో విస్తరించిన జవహర్ నగర్ లో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసం ఉంటున్నారన్నారు. గత 30 సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు నివాసితులుగా ఉన్నారన్నారు.అయితే పాత ఇండ్ల స్థానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లేదా పాత ఇంటి స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి కూడా అనుమతులు మంజూరు చేయాడం లేదు.గత ప్రభుత్వాలు ఇచ్చిన 58,59 జీవో ద్వారా వచ్చిన పట్టాలు ఇప్పుడు నూతనంగా ఇండ్లు కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంకా మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉండడంతో అక్కడ చేపట్టాల్సిన ఒపెన్ జిమ్,సమీకృత మార్కెట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండడంతో పనులు జరగకపోవాడంతో ఖాళీ



స్థలాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని దానికి సంబంధించిన పరిష్కారం తక్షణమే చూపి భూములు కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కల్లేపల్లి సదానంద్, గజ్వేల్ శంకర్, అనంతలక్ష్మి, మిట్టు ,మాజీ కార్పొరేటర్లు కుతాడి సాయి, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి

– జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16**



కొత్తగూడెం లీగల్: జనవరి 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు.అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

## కందికట్కూర్ సర్పంచ్ గా గెలిచిన విజయమ్మకు, కుమారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణురావు లకు, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం...

**తెలుగు వెలుగు : ఇల్లంతకుంట ప్రతినిధి, అర్ రేవంత్ గౌడ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో..... గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ విజయమ్మకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణురావు, ఉప సర్పంచ్ దొమ్మటి అజయ్ గౌడ్, మరియు వార్డు సభ్యులులకు ఘనంగా సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యకులు తాళ్లపెల్లి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బత్తిని విప్లవ్ గౌడ్, క్యాషియర్ చెక్కిళ్ళ లక్ష్మణ్ గౌడ్, డైరెక్టర్లు రాచకొండ అంజయ్య, కమిరె కనకయ్య, బోల్గం శ్రీనివాస్, పొన్నం శేఖర్, ఊరేడి సత్తయ్య, దొమ్మటి లక్ష్మీరాజం, తాళ్లపెల్లి కనకయ్య, దొమ్మటి సురేష్, మాజీ సర్పంచ్ ముత్యం అమర్, మాజీ ఎంపీటీసీ దొమ్మటి కిషోర్ కుమార్, ముత్యం సతీష్, ముత్యం రాములు, దొమ్మటి రామచంద్రం, రాచకొండ రోశాల్, బత్తిని శ్రీనివాస్, దొమ్మటి మల్లేశం, దొమ్మటి వెంకటేశం, చెక్కిళ్ళ ఎల్లయ్య, దొమ్మటి లక్ష్మణ్, కమిరె శ్రీనివాస్, దొమ్మటి నర్సయ్య, తాళ్లపెల్లి నాగేశం, బోల్గం దేవయ్య, గౌడకుల బంధువులు తదితరులు పాల్గొన్నారు...

## గంగదేవిపల్లిలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థుల విద్యా పర్యటన



**తెలుగు వెలుగు: గీసుగొండ**

గంగదేవిపల్లి గ్రామాన్ని బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పాలన, అభివృద్ధి విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం వారికి లభించింది. ఈ విజిట్‌లో గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కూసం స్వరూప%-%రమేష్ విద్యార్థులతో మమేకమై మాట్లాడారు. గ్రామంలో అమలవుతున్న గ్రామ కమిటీ వ్యవస్థ గురించి వివరించారు. గ్రామాభివృద్ధి కమిటీ, విద్యా కమిటీ, వాటర్ కమిటీ, ఆరోగ్య%-%పారిశుద్ధ్య కమిటీ, మహిళా స్వయం సహాయక సంఘాల కమిటీ, పర్యావరణ కమిటీలు ప్రజల భాగస్వామ్యంతో ఎలా సమర్థవంతంగా పనిచేస్తున్నాయో స్పష్టంగా తెలియజేశారు. పారదర్శక పాలన, ప్రజల సహకారం, సంఘటిత కమిటీల సమర్థ నిర్వహణ వల్ల గంగదేవిపల్లి గ్రామం రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎలా గుర్తింపు పొందిందో వివరించారు. గ్రామం సాధించిన వివిధ అవార్డులు, గుర్తింపులు కూడా విద్యార్థులకు తెలియజేశారు. ఈ విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు గ్రామ పాలన విలువలు, బాధ్యతాయుత నాయకత్వం, అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకున్నారు. గంగదేవిపల్లి గ్రామం అభివృద్ధికి ఆదర్శ గ్రామంగా నిలుస్తున్నదానికి ఈ విజిట్ నిదర్శనంగా నిలిచింది.

# గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన అందించాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**తెలుగు వెలుగు: హన్మకొండ**

హనుమకొండ భవానీ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సంగెం, గీసుగొండ, పరకాల మండలాలకు చెందిన నూతన కాంగ్రెస్ సర్పంచులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కారణమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచులు, ప్రతినిధులు:

1. గొల్లపల్లి సర్పంచ్ శ్రీమతి కన్నబోయిన సంధ్యస్వామి, వార్డు సభ్యులు 2. కృష్ణానగర్ సర్పంచ్ గోపతి రవళి రవి యాదవ్, వార్డు సభ్యులు 3. మొండ్రాయి సర్పంచ్ శ్రీమతి గూడ స్వరూప, వార్డు సభ్యులు 4. ముమ్మిడివరం సర్పంచ్ నల్లం వీరస్వామి, వార్డు సభ్యులు 5. తీగరాజుపల్లి సర్పంచ్ కరజుగుత్త



గోపాల్, వార్డు సభ్యులు
6. వంజరపల్లి ఉపసర్పంచ్ మోర్తాల చందర్ రావు, వార్డు సభ్యులు 7. వెంకటాపూర్ సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు 8. వి.ఆర్.ఎన్ తండ సర్పంచ్ బానోతు వెన్నెల అవినాష్, వార్డు సభ్యులు 9. అనంతరం సర్పంచ్ తాటికాయల సతీష్, వార్డు సభ్యులు 10. కోనయమాకుల సర్పంచ్ వజ్ర రాజు, వార్డు సభ్యులు
11. శాయంపేట (హెచ్) సర్పంచ్ గాలి యాకయ్య, వార్డు సభ్యులు 12. కామారెడ్డిపల్లి సర్పంచ్ చిర్రా అనిత రాజయ్య, వార్డు సభ్యులు ఈ కార్యక్రమం గ్రామస్థాయి పాలనలో కాంగ్రెస్ పార్టీ పాత్రను మరింత బలోపేతం చేస్తుందనే విశ్వాసాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచులను సాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ ఇన్చార్జ్ మెచ్చ నాగేశ్వరావు

**తెలుగు వెలుగు దమ్మపేట మండల ప్రతినిధి డిసెంబర్ 16**



అశ్వారావుపేట మండల నాయకులతో తన నివాసం తాటి సుబ్బన్న గూడెం లో ప్రత్యేక సమావేశం నిర్వహించి రాబోవు స్థానిక సంస్థల ఎంపీటీసీ.,జడ్పీటీసి మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి, అన్ని సీట్లు విజయం సాధించాలనీ అందరికి చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో 1)జుజ్జూరు వెంకన్న బాబు అశ్వారావుపేట మండల ప్రెసిడెంట్ 2)ఉపాధ్యాయల ప్రకాష్ జిల్లా అధికార ప్రతినిధి 3) దొడ్డ రమేష్ దమ్మపేట మండల అధ్యక్షుడు 4) జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి మాజీ ఎంపీపీ 5) జూపల్లి రమణారావు మాజీ జడ్పీటీసి 6) సున్నం నాగమణి మాజీ జడ్పీటీసి.బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు.మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు 7)కాసాని చంద్రమోహన్ 8)మందపాటి రాజమోహన్ రెడ్డి 9)శంక ప్రసాద్ 10) .శ్రీరామ్ మూర్తి 11)భూక్య ప్రసాద్ 12)మోహన్ 13) రఘురాం 14)సున్నం సత్యనారాయణ 15)రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో బిజెపి సర్పంచ్ జయప్రసాద్‌ను సత్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు భోగ శ్రావణి



**తెలుగు వెలుగు / మల్యాల డిసెంబర్16**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద గ్రామపంచాయతీ మల్యాల మండల కేంద్రంలో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోదరి బొట్ల జయ-ప్రసాద్ ని కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్
ఈ కార్యక్రమంలో మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, తాటిపాముల శ్రీహరి, దూస దేవరాజు,కొక్కుల సుధాకర్, కుర్ర శీను, గుండేడి ఆంజనేయులు, కటకం మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం



**తెలుగు వెలుగు / మల్యాల డిసెంబర్16**

ముత్యంపేట గ్రామ సర్పంచ్‌గా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దారం ఆదిరెడ్డి భారీ మెజారిటీతో విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొని ఆదిరెడ్డి కి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ దారం ఆదిరెడ్డి హామీ ఇచ్చారు.

## విశ్వహిందూ పరిషత్ మరియు భారతీయ యువసేవ సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా మద్దిశెట్టి సామేలు,కి బాధ్యతలు అప్పగించడం జరిగింది.

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16**



ఈ నియామకానికి సంబంధించి విశ్వహిందూ పరిషత్ నేషనల్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, అలోక్ కుమార్ కి, అలాగే విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దక్షిణ భారత రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ సౌరవ్ దాస్ జీ కి మద్దిశెట్టి సామేలు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పంచాయతీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు పూర్తయ్యే వరకు మద్దిశెట్టి సామేలు, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జిగా కొనసాగుతారని అధిష్టానం స్పష్టం చేసింది.ఇట్లు,డాక్టర్ సౌరవ్ దాస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దక్షిణ భారత రాష్ట్రాల ఇన్చార్జ్

# ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా శ్రావణి



**ఆర్మూర్ తెలుగు వెలుగు డిసెంబర్ (16)**

ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పూజారి శ్రావణి స్వీకరించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటి సిబ్బంది మున్సిపల్ కమిషనర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్లాన్ని పరిశీలించి మునిసిపల్ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.

## కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే,తల్లి మృతి పట్ల సంతాపం తెలిపిన -రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 16**

కొత్తగూడెం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మండే వీరహనుమంతరావు తల్లి మండే సీతమ్మ ఇటీవల మరణించారు.మంగళవారం సుజాతనగర్ నాయకుల గూడెం లోని ఆమె స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండే తో పాటు ఆయన సోదరులు,కుటుంబ సభ్యులను కొత్వాల పరామర్శించి సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్,మండే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు-వెలుగు



# నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోండి

**- భాజపా పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ భూక్య సంగీత**

**దంతాలపల్లి తెలుగు వెలుగు చిల్ల రేణుక:**



నరసింహుల పేట మండలంలోని ,:గ్రామాల అభివృద్ధికి నూతనంగా గెలిచిన సర్పంచులు కృషి చేయాలని భాజపా పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ భూక్య సంగీత అన్నారు.మంగళవారం రెండవ విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో నూతనంగా ఏర్పడ్డ గ్యామాతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భాజపా పార్టీ బలపరచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్య వినోద గెలుపొందడంతో శాలువాతో సన్మానించారు.అనంతరం గెలుపుకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ భాజపా ఇన్చార్జి భూక్య సంగీతను కూడా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా భూక్య సంగీత మాట్లాడుతూ..ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని ప్రజా సమస్యలు తీరుస్తూ గ్రామాల అభివృద్ధికి నూతన సర్పంచ్ లు కృషి చేయాలని కోరారు.నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ గ్యామతండాను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరు నాయక్,ఉప సర్పంచ్ బానోతు జయ,వార్డు సభ్యులు భూక్య సునీత,భూక్య రవి,భూక్యా సీలి తదితరులు ఉన్నారు.

# ఊకల్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనంతో విజయోత్సవాలకు దైవ ఆశీస్సులు

**తెలుగు వెలుగు: గీసుగొండ**



గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించిన అనంతరం, విజయోత్సవాల్లో భాగంగా రాంపురం గ్రామ సర్పంచ్ రడం భరత్ ఊకల్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ దైవ దర్శనంలో ఊకల్ గ్రామ సర్పంచ్ కక్కర్ల సుభాష్, దశ్రు తండా సర్పంచ్ బిక్షపతి, సూర్య తండ గ్రామ సర్పంచ్ బానోతు రాఘవేంద్ర పాల్గొన్నారు. స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజాసేవకు శక్తి, ధైర్యం, సద్బుద్ధి ప్రసాదించాలని ప్రార్థించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, ఐక్యతతో కూడిన పాలన కొనసాగాలని ఆకాంక్షించారు. దైవ ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా వారు వ్యక్తం చేశారు.

# మంత్రి నీ కలిసి ఆశీస్సులు తీసుకున్న సర్పంచ్ ఉప సర్పంచ్

**- రాంసాన్ పల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.**
**- నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు నా యొక్క ధన్యవాదాలు.**
**- రాంసాన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి మంత్రి ఆశీస్సులు తీసుకున్న హనుమంతు**



అందరూ నియోజవర్గం అందోల్ మండలం లో ఉన్న రాంసాన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిగా హనుమంత్ గెలుపొందారు నన్ను గెలిపించిన గ్రామ ప్రజల రుణం ఎప్పటికీ మర్చిపోను అని హనుమంతు అన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ తన సంగారెడ్డి స్వగృహంలో మంత్రిని మన గ్రామంలో అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి గ్రామ అభివృద్ధి పనులు తీసుకొస్తానని హనుమంతు అన్నారు నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషన్ వర్మ ఉప సర్పంచ్ పృధ్వీసాగర్ రెడ్డి. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్. మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య మాజివార్డ్ మెంబర్లు సాలె కృష్ణ అంజ గౌడ్ అలాగే రాంసన్పల్లి సీనియర్ నాయకులు. జోగి రెడ్డి కిష్టరెడ్డి శివరెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆ పంచాయతీ పోరులో తగ్గేదేలే.. కానీ చివరికి ఓటమి..

# అనసూయ లింగం ఘనవిజయం



**తెలుగు వెలుగు:** సంగారెడ్డి జిల్లా జిల్లా ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పెద్ద రెడ్డి పేట గ్రామపంచాయతీ పోరు సమరం నువ్వా నేనా..! అనే విధంగా కొనసాగిందని చెప్పుకోవచ్చు. ఈ గ్రామం నుండి అంజయ్య.. కుమ్మరి అనసూయ లింగం ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచారు. వీరికి మంత్రి దామోదర్ రాజనర్సింహ బరిలో నిలిచిన అంజయ్యను తప్పుకోవాలి అని చెప్పిన నేను బరిలో ఖచ్చితంగా ఉంటానని చెప్పుకొచ్చారు.. ఆయన చేసేదేమీ లేక ఇద్దరిట్లా ఎవరు గెలిస్తే వాళ్లే నా వాళ్ళు అని చెప్పడం జరిగిందని తెలుస్తుంది. ఈ పంచాయతీ పోరులో వీరిద్దరిలో ఎవరు తగ్గినా ఆ పంచాయతీ ఏకగ్రీవం అయ్యేది... కానీ ప్రెస్టేజ్ సవాల్గా తీసుకున్న అంజయ్య వచ్చిన అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలి అనుకున్నాడు ఏమో.. వదులుకుంటే మళ్లీ ఈ రిజర్వేషన్ రాదు అనుకున్నాడు ఏమో.? ఎవరు చెప్పినా వినలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు గ్రామపంచాయతీ సర్పంచ్ల అధికార పదవి అయిపోయి సంవత్సరం దాటిన ప్రజాసేవ కోసం తన ప్రభుత్వ ఉద్యోగి డిఫెన్స్ లో పనిచేసే ఆర్మీ డిఫెన్స్ కు సైతం రాజీనామా చేసి సంవత్సరం పదవి కాలం ముగిసిన..ఆ గ్రామంలో పలు అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు వారి బాగోగులు తెలుసుకుంటూ దగ్గరయ్యారు లింగం.. ఎన్నికల్లో ఇద్దరు కూడా తగ్గేదే లేదంటూ బరిలో ఓరాహోరీగా నిలిచి జోరుగా ప్రచారం చేశారు. రెండో విడత ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి అనసూయ లింగం భార్య, రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి అంజయ్య పై 386 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. లింగం చేసిన అభివృద్ధి పనులు వారి మంచితనమే వారిని గెలిపించిందని గ్రామస్తులు మాట్లాడుతున్న పరిస్థితి నెలకొంది. ఎక్కడ కూడా తగ్గేది లేదు అవసరమైతే నాకున్న పొలం మొత్తం అన్ని కూడా ఎన్నికల్లో జోరు ప్రచారం చేస్తానని

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం..

**- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరులుతున్న ఎన్నికల సామాగ్రి ని దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్**
**- పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**
**- పోలింగ్ శాతం రిపోర్ట్ సమయానుసారంగా ఎప్పటికప్పుడు అందించాలి**
**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్**




**(తెలుగు వెలుగు) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16:** బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేపు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని , ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ మండలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీ లలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా..

**- ఓటర్ మహాశయులు మాత్రం యువకుడు కోల నాగరాజు కు పట్టం**
**- గెలిపించిన ప్రజలందరికీ నాయొక్క ధన్యవాదములు**
**- చింతకుంట కాంగ్రెస్ సర్పంచ్ కోల నాగరాజ్**



**సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్ 16** గ్రామపంచాయతీ పల్లి పోరు రసవత్తరంగా కొనసాగిందని చెప్పవచ్చు. మొదటి విడతలో జరిగిన ఫలితాలు కౌంటింగ్ లో కాంగ్రెస్ హవా జోరుగా కొనసాగింది. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పర్వం ఆదివారం ఉదయం పోలింగ్ ఏడు గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కొనసాగింది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం చింతకుంట గ్రామంలో ఓకే కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు ఇద్దరు బరిలో ఉండడం గమనార్హం..! వీరిలో ఒకరు కోల నాగరాజు.. మరొకరు రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్ మల్లయ్య లు తగ్గేదే లేదంటూ బరిలో నిలిచారు. ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గ్రామ ప్రజలు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి కూలర్ నాగరాజుకు విజయాన్ని కట్టబెట్టి సర్పంచు ను చేశారు. ప్రత్యర్థి అభ్యర్థి మల్లైపై 109 ఓట్ల మెజార్టీతో కోల నాగరాజు విజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన కోల నాగరాజు మాట్లాడుతూ.. చిన్నవయస్సుడైన నన్ను గ్రామ ప్రజలు ఆదరించి ఆశీర్వదించి వారి అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించిన ప్రతి వారికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన వారి కోసం గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానన్నారు.

# గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

**- ఎస్ ఇటిక్యాల గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్**

**సంగారెడ్డి జిల్లా ఆందోల్ కాన్స్టెన్సీ తెలుగు వెలుగు డిసెంబర్ 14**



: పుల్కల్ మండల పరిధిలోని ఎస్, ఇటిక్యాల, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, స్వప్న సురేందర్ గౌడ్, ప్రత్యర్థి (బిఆర్ఎస్)అభ్యర్థి పైన 579 ఓట్ల మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నేను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేషిన నాటినుండి,నావెన్నుతట్టి, నా వెన్నంటే ఉండి, నన్ను, మన పార్టీ వార్డు మెంబర్లను, గెలిపించిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ముఖ్యంగా గ్రామంలోని యూత్,పార్టీ కార్యకర్తల, సహకారంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజలందరికీ, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ..

# అన్నా సాగర్ లో స్వతంత్ర అభ్యర్థి ఘన విజయం

**- అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ సింగూరి మల్లేశ్వరి విజయ్ కుమార్**

**సంగారెడ్డి జిల్లా ఆందోల్ కాన్స్టెన్సీ ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్ 16**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి, సింగూరి మల్లేశ్వరి, విజయ్ కుమార్ ప్రత్యర్థి (కాంగ్రెస్)అభ్యర్థి పైన 160 ఓట్ల మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందర్భంగా సింగూరి మల్లేశ్వరి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వాటి నుండి నా విన్నంటూ ఉండి గెలుపు దిశగా కృషి చేసిన అక్క చెల్లెలకు అన్నదమ్ములకు కార్యకర్తలకు గ్రామ పెద్దలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు మల్లేశ్వరి విజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధి దిశగా కొనసాగిస్తామని.. మాపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని కట్టబెట్టిన దానికి వమ్ము చేసుకోమని,,

# పోతిరెడ్డిపల్లి లో స్వతంత్ర అభ్యర్థి విజయలక్ష్మి విజయం

**- పేరులోనే విజయం.. విజయలక్ష్మిని గెలిపించిన గ్రామ ప్రజలు**

**- నన్ను గెలిపించిన నా గ్రామ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటా..**



గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలలో భాగంగా ఆదివారం జరిగిన పోలింగ్ కౌంటింగ్ ఫలితాల్లో ఆందోల్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా స్వతంత్ర అభ్యర్థి గొల్ల నాగొల్ల విజయలక్ష్మి కాంగ్రెస్ ప్రత్యర్థి అభ్యర్థిపై 102 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా గొల్లనాగొల్ల విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు నేను స్వాతంత్ర సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేషిన నాటినుండి నావెన్ను తట్టి నా వెన్నంటే ఉండి నన్ను మన ఫార్టీ వార్డు మెంబర్లగా గెలిపిచ్చిన గ్రామ పెద్దలు యువకులు, మహిళలు ముఖ్యంగా గ్రామంలోని యూత్ పార్టీ కార్యకర్తల సహకారంతో నన్ను గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెల్పించిన గ్రామ ప్రజలందరికి పేరు పేరు నా ధన్యవాదములు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి కే కట్టుబడి ఉంటానన్నారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలందరికి ప్రతేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారీ మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థి విజయం

**తెలుగు వెలుగు కామారెడ్డి (డిసెంబర్ 16)**



కామారెడ్డి జిల్లా నారెడ్డిపేట మండలం జలాల్పూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 348 ఓట్లతో భారీ విజయం ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై నమ్మకముతో నాకు ఓటును వేసి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నానని గ్రామ ప్రజలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ముందు ఉండి పరిష్కరిస్తానని గ్రామాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతానని తెలియజేశారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్

**వార్డు సభ్యులను సన్మానించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి..**

**(తెలుగు వెలుగు) కామారెడ్డి జిల్లా బీబీపేట్ డిసెంబర్ 16:**



నూతనంగా ఎన్నికైన తుజాల్ పూర్ గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత - శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ రంగయ్య గారి లచ్చి రెడ్డి వార్డ్ సభ్యులను మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ని దుబ్బాక శాసనసభ్యులు కొత్తప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానం చేసారు . ఈ కార్యక్రమం లో తుజాల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పెనుబెల్లి సుధాకర్ రెడ్డి ,గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తలారి రమేష్ మాజీ వార్డ్ సభ్యులు లింగే పల్లి స్వామి. గుండెల్లి పర్శరాములు. తలారి శ్రీనివాస్.మరియు యూత్ నాయకులు కొమ్ము ప్రేమ్ కుమార్, అందె ఆనంద్, సునుగురి కిరణ్. గుండెల్లి నాగరాజు. నక్క సంతోష్, చిట్టపురం పర్శరాములు,అందె రమేష్ గౌడ్,బొట్ల సుధాకర్,కొమ్ము బాబు.కన్న సంతోష్ గౌడ్ రఘుపతి రెడ్డి మరియు నూతనంగా గెలుపొందిన వార్డ్ సభ్యులు. అందె మమత. అక్కమొల్ల రేణుక. కన్న సులోచన.గుండెల్లీ భూలక్ష్మి. గుడ్ల అంజా గౌడ్. పరదేశి నరేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి తుజాల్ పూర్ గ్రామానికి తన తండ్రి కి శే శ్రీ పెనుబెల్లి నారాయణ రెడ్డి గారి జ్ఞాపకార్ధం గా వైకుంఠ రథం మరియు ఫ్రీజర్ ను జనవరి 1 2026 నా అందజేస్తానని తెలిపారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు 3వ దశ..

**(తెలుగు వెలుగు) కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 16:**



గ్రామ పంచాయతీలకు జరుగుతున్న 2వ సాధారణ ఎన్నికల 3వ దశ సందర్భంగా ప్రజా శాంతి, శాంతి భద్రతలు కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ( బి.ఎన్.ఎస్.ఎస్.) సెక్షన్ 163 కింద కామారెడ్డి జిల్లాలో నిషేధాజ్ఞలు విధించబడినట్లు జిల్లా కలెక్టర్ %౿% జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

-నిషేధాజ్ఞల వివరాలు:

అమలు ప్రాంతం: కామారెడ్డి జిల్లా పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రాంతాలు

అమలు కాలం:

?? 15.12.2025 సాయంత్రం 5:00 గంటల నుండి

?? 18.12.2025 ఉదయం 10:00 గంటల వరకు(లేదా ఓట్ల లెక్కింపు పూర్తై, ఎన్నికల సామగ్రి సురక్షితంగా నిల్వ చేసే వరకు ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, న్యాయంగా సాగేందుకు ప్రజా శాంతి భద్రతలను పరిరక్షించడం., జిల్లా పరిధిలోని అన్ని పౌరులు, సంస్థలు నిషేధాజ్ఞలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా పోలీసు శాఖ నిషేధాజ్ఞల అమలును పర్యవేక్షించడం జరుగుతుందని, నిషేధాజ్ఞల ఉల్లంఘన పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అధికార పార్టీ కి అనుకూలంగా జిహెచ్ఎంసి డివిజన్లో పునర్విభజన

**- డివిజన్ పునర్విభజనలో ప్రమాణాలు పాటించని జిహెచ్ఎంసి అధికారులు**

**(తెలుగు వెలుగు)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 28 మున్సిపాలిటీల విలీన ప్రక్రియ సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియకు సంబంధించి అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా నిజాంపేటకు సంబంధించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ని జిహెచ్ఎంసిలో విలీనం చేయడానికి స్వాగతిస్తూనే డివిజన్లో పునర్విభజన అనేది ఇలాంటి శాస్త్రీయ ప్రమాణాలు లేకుండా జరిగిందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి లో విలీనం చేయడానికి అంటే ముందు లేదా డివిజన్లో పునర్విభజనకు ముందే స్థానికంగా ఉన్న వివిధ పార్టీల ప్రజాప్రతినిధులతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని మేధావులను ఉద్యోగులను ప్రజల అభిప్రాయాలను అనుసరించి డివిజన్ల విభజన జరుగుతే బాగుండేదని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోను అనుసరించి జిహెచ్ఎంసి లో దాదాపు 300 డివిజన్లను ఏర్పాటు చేసిందని కానీ ఒక డివిజన్లో 9000 ఓటర్లు ఉంటే మరొక డివిజన్లో దాదాపు 85 వేల పైచిలు ఓటర్లు ఉన్నారని డివిజన్లో పునర్విభజన అనేది ఓటర్ల ప్రాతిపదికగా లేదా జనాభా ప్రాతిపదికగా జరిగిందో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉందని ప్రస్తుతం దాదాపు రెండు లక్షలకు పైన గా ఓటర్లు కలిగిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికార పార్టీకి అనుగుణంగా నాలుగు డివిజన్లుగా విభజించిందని ఎంఐఎం ప్రాబల్యం కలిగిన ప్రాంతాలలో 9,000 ఒకే ఒక డివిజన్ గా విభజించిన రాష్ట్ర ప్రభుత్వం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రం 50 వేలకు పైగా ఓటర్లను ఏ విధంగా ఒక డివిజన్ గా పరిగణిస్తారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గత పాలకమండలి ప్రజలకు కావలసిన కనీసం మౌలిక వసతులను కూడా కల్పించలేకపోయిందని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, దోమలు, వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెత్త



సేకరణ, ప్రభుత్వ భూముల ఆక్రమణకు నిజాంపేట కార్పొరేషన్ పేరుగాంచిందని కనీసం జిహెచ్ఎంసిలో కార్పొరేషన్ విలీనం తర్వాత ప్రజలకి 20వేల లీటర్ల వరకు ఉచిత మంచినీరు సరఫరా, ప్రాపర్టీ టాక్స్ వంటివి సదుపాయాలు వచ్చినప్పటికీ జిహెచ్ఎంసి వద్ద డబ్బులు లేక అప్పుల్లో కూర్కుపోయిందని అలాంటప్పుడు ప్రస్తుతం ఉన్న జిహెచ్ఎంసి లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేని జిహెచ్ఎంసి కమిషనర్ ఇప్పుడు నూతనంగా జిహెచ్ఎంసిలో కలిపిన డివిజన్లో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలని ప్రజలకు పరిపాలన అధికారణ వికేంద్రీకరణ జరగాలి అంటే తక్కువ ఓటర్లతో ఎక్కువ డివిజన్లుగా పునర్ వ్యవస్థీకరించాలని భారతీయ జనతా పార్టీ తరపున నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ప్రజల తరఫున డిమాండ్ చేశారు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిజాంపేట కార్పొరేషన్ కు సంబంధించిన బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రగతి నగర అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సీనియర్ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు అలాగే జిహెచ్ఎంసి ఇచ్చిన ఫార్మేట్ ప్రకారం డివిజన్ అభ్యంతరాలను జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలోని ఇన్వార్డ్ సెక్షన్లో సమర్పించడం జరిగిందని తెలియజేశారు

# జూపల్లి రమేష్ బాబును కలిసిన సర్పంచ్ సత్యం వరలక్ష్మి, ఉపసర్పంచ్ సాదు జోషి

**(తెలుగు వెలుగు)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ సత్యం వరలక్ష్మి, ఉప సర్పంచ్ సాదు జోషి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కలిసి మండల స్థాయి నాయకుడు జూపల్లి రమేష్ బాబును కలుసుకుని తమ ఆనందాన్ని హర్షాతిరేకాలతో వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి,



రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలనే దృఢ సంకల్పాన్ని నాయకులు వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ సత్యం వరలక్ష్మి ఉప సర్పంచ్ సాదు జోషిని శాలువాతో ఘనంగా సత్కరించి, గ్రామ అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని కొనియాడుతూ శు భాకాంక్షలు తెలియజేశారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ, సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.మండల నాయకుడు జూపల్లి రమేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఊట్లపల్లి గ్రామపంచాయతీ నాయకత్వం ఐక్యంగా పనిచేస్తుండడం అభినందనీయమని అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం, మార్గదర్శనం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేపాల్ సరిహద్దుల నుండి స్వగ్రామ సేవ దాకా.. లక్షల వేతనాన్ని కాదని మాతృభూమి కోసం కదిలిన ఎంఈఐయల్ మేనేజర్!

**వ్యూహరచనలో మేటి నిజాయితీలో సాటి అసాధ్యమైన వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన నిస్వార్థ సైనికుడు కొనకళ్ళ సత్యనారాయణ**

**(తెలుగు వెలుగు)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామం ఇది కేవలం ఒక ఇంజనీర్ ఉన్నత స్థానానికి ఎదిగిన కథ కాదుబీ ఇది కోట్లాది రూపాయల ప్రాజెక్టులను నడిపిస్తూనే, తన మాతృభూమిపై, తాను నమ్మిన సిద్ధాంతంపై చూపించిన అచంచలమైన నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. ఆయనే కొనకళ్ళ సత్యనారాయణ. వృత్తిరీత్యా దేశ సరిహద్దుల్లో ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టిస్తున్నా, ప్రవృత్తిలో మాత్రం మట్టి మనుషుల సంక్షేమం కోరే నిఖార్సైన నాయకుడు.

ఉన్నత వృత్తి.. అసాధారణ నేపథ్యం కొనకళ్ళ సత్యనారాయణ దేశంలోనే మౌలిక సదుపాయాల రంగంలో అగ్రగామి సంస్థ అయిన మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ( ఎంఈఐయల్ ) లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల నిర్వహణలో ఆయన నైపుణ్యం, అంకితభావం అపారం ప్రస్తుతం ఆయన బీహార్ రాష్ట్రంలో నేపాల్ సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేతృత్వం వహిస్తున్నారు. ఆ కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో వేల మందిని నడిపించే నాయకత్వ పటిమ ఆయన సొంతం అయితే ఎంత ఎత్తుకు ఎదిగినా ఆయన హృదయం మాత్రం ఎల్లప్పుడూ తన స్వగ్రామం అశ్వారావుపేట మండలం, తిరుమలకుంటతోనే ముడిపడి ఉంది. వేతన నష్టాన్ని లెక్కచేయని నిస్వార్థం సత్యనారాయణ నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయనకున్న విశ్వాసానికి సాటి లేదు. నేటి కాలంలో పదవుల కోసం, పైసల కోసం రాజకీయాలు చేసే వారు పెరిగిపోతున్న తరుణంలో, ఆయన ఒక అరుదైన బాటను ఎంచుకున్నారు. నేపాల్ సరిహద్దు ప్రాంతాల నుండి స్వగ్రామానికి చేరుకోవడానికి వందల కిలోమీటర్ల ప్రయాణం ప్రాజెక్ట్ మేనేజర్ స్థాయిలో ఉండి భారీ వేతనాన్ని సైతం లెక్కచేయకుండా కేవలం పార్టీ కోసం పది రోజుల ముందే సెలవు తీసుకుని రావడం ఆయన అంకితభావానికి నిదర్శనం ఆయన రాక వెనుక ఉన్న లక్ష్యం ఒక్కటే ఎటువంటి పదవి ఆశించకుండా వ్యక్తిగత లాభాన్ని కోరకుండా కాంగ్రెస్ జెండా తన గడ్డపై రెపరెపలాడాలనే సంకల్పం.క్లిష్ట పరిస్థితుల్లో 'ఛాణక్య' వ్యూహం కొనకళ్ళ సత్యనారాయణ హార్డ్ వర్క్ నిజాయితీ ప్రజల్లో ఆయనకు తిరుగులేని విశ్వసనీయతను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా రాజకీయంగా ఎంతో



క్లిష్టమైన, గెలుపు కష్టమనుకున్న 3వ వార్డు, 6వ వార్డులలో ఆయన తనదైన శైలిలో ప్రచారం చేసి ప్రజల మనసు గెలుచుకున్నారు. పదవి ముఖ్యం కాదు మనం చేసే పనిలో నిజాయితీ ఉంటే ప్రజలే మనల్ని నడుపుతారు. అని నమ్మే సత్యనారాయణ కేవలం మాటలతో కాకుండా చేతలతో ఆ వార్డుల్లో పార్టీ పట్టును పెంచారు. ఆయన పర్యవేక్షణలోనే సర్పంచ్ అభ్యర్థి కోర్సా రాజేష్ అఖండ విజయం సాధించడం, సత్యనారాయణ రాజకీయ వ్యూహరచనకు ప్రజలతో ఆయనకున్న అనుబంధానికి నిదర్శనం.నాయకుడి నమ్మకం.. ప్రజల గుండెల్లో స్థానం "ప్రజల్లో, యువతలో 'నీతి, నిజాయితీకి మారు పేరు' కొనకళ్ళ సత్యనారాయణ" అనే పేరు బలంగా నాటుకుపోయింది. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టిలో కూడా సత్యనారాయణ అత్యంత నమ్మకస్తుడైన, విలువలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. తిరుమలకుంట గ్రామంలో ఆయన మాటకైనా, బాటకైనా ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. వృత్తిపరమైన జీవితంలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగినా, కష్టకాలంలో తన గ్రామానికి, తన నమ్మిన సిద్ధాంతానికి అండగా నిలబడాలనే ఆయన తపన నేటి యువతకు ఒక గొప్ప పాఠం. శ్రమశక్తికి, నిజాయితీకి నిలువెత్తు రూపం కొనకళ్ళ సత్యనారాయణ అనడంలో సందేహం లేదు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456